మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 24.03.2026 | సంపుటి : 01 | సంచిక : 77 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 24.03.2026 | Volume : 01 | Issue : 77 | Pages : 08 | Cost : 2/- |




## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం

### - ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్ మార్చి 23 :** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్లు తన ట్రూత్ మిగతా2లో...

## హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం**

**నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు**

**రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ**

**ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్**

**గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్**

**శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,మార్చి 23 :** ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు మిగతా2లో...



## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ మార్చి 23** పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను

మిగతా2లో...

## సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**అభినందనలు తెలుపుతు ఎక్స్‌లో పవన్ పోస్ట్**




## తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్

### - 27 స్థానాల్లో బీజేపీ పోటీ




## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

**అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు**

**హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్**

**హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్,23 :** బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అస త్యాలు చెప్పారని మిగతా2లో...

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

**పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం**

**బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం**

**బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు**

**ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




## "నకిలీ షాపుతో లోన్...

# సర్వే నంబర్లతో మోసం

**● టిఆర్ఎస్ పార్టీకి చెందిన**

**తాజా మాజీ సర్పంచి స్కాం బహిర్గతం!"**

**ప్రజావాణి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

సిరిసిల్ల నియోజకవర్గం లోని ఒక మేజర్ గ్రామపంచాయతీలో సంచలనం రేపుతున్న భారీ బ్యాంక్ మోసం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. టిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచి బ్యాంకును మోసం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అసలు కిరాణా షాపు లేకపోయినా ఉన్నట్లు నకిలీ పత్రాలు సమర్పించి టర్మ్ లోన్ పొందినట్లు సమాచారం. అంతేకాకుండా, తన భార్య పేరుతో క్రాప్ లోన్ కోసం రెండు సర్వే నంబర్లలో మార్పులు చేసి మరోసారి బ్యాంకును మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం బయటపడటంతో సంబంధిత తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

**● సర్పంచ్ కాలం నుంచే అవినీతి వివాదాలు**

సదరు టిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచి గ్రామపంచాయతీ పదవిలో ఉన్నప్పటి నుంచే అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం, పనులు చేయకుండా బిల్లులు వేశారనే ఆరోపణలు అప్పట్లోనే వినిపించాయని అంటున్నారు.

ఈ వ్యవహారంపై గ్రామానికి చెందిన కొంతమంది ప్రజలు ఆర్టీఐ (=×) దరఖాస్తులు కూడా వేసినట్లు సమాచారం. దీంతో మరిన్ని కీలక విషయాలు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు.

**● జెడ్పిటిసి టికెట్ ఆశలు... ప్రజల్లో తీవ్ర ఆగ్రహం**

ఇదిలా ఉండగా, సదరు టిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచి రాబోయే ఎన్నికల్లో జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం రావడంతో ప్రజల్లో ఆగ్రహం మరింత పెరిగింది."ఇలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి టికెట్ ఇస్తే ఇంకెంత అవినీతి జరుగుతుందో?" అంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు.

**ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తూ:**

- వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి
- జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలనే ఆలోచనను పార్టీ విరమించుకోవాలి
- బ్యాంక్ మోసం కేసులో కఠిన చర్యలు తీసుకోవాలి
- సర్పంచ్‌గా ఉన్న సమయంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

అని కోరుతున్నారు.

**స్థానికులు మాట్లాడుతూ,**

"ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇలా మోసాలకు పాల్పడటం అత్యంత తీవ్ర మైన విషయం. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు ఆగుతాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.




● ప్రజావాణి వరుస కథనాలు... పూర్తి నిజాలు త్వరలోఈ వ్యవహారంపై మరిన్ని ఆధారాలను సేకరిస్తున్న ప్రజావాణి,
● సర్పంచ్ కాలంలోని అవినీతి
● తెలంగాణ గ్రామీణ బ్యాంకు లోన్ మోసం పూర్తి వివరాలు ● ఆర్టీఐ ద్వారా బయటపడుతున్న నిజాలు
పై అంశాలపై వరుస కథనాలను త్వరలో మీ ముందుకు తీసుకురానుంది.

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు.

ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ. 15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి.

సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. గత దశాబ్దం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారు. పశ్చిమాసియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అను సరిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ప్రతి ఒక్కరికీ అది ప్రభావం చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల .. గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువ దిగుమతి చేసుకుంటోందని ప్రధాని తెలిపారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ. 15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బడ్జెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ. 12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ..

రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ. 15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌ల లో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్‌లో చెప్పారని, ఈసారి బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాది కల్లా రూ. 12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ. 46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ. 12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బడ్జెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన సబ్జెక్టుపై కాదని చెప్పారు. తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ. 5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷–గ్గ్÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷–లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా? నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా? ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా? లేదా? బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు.

## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ – అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

# సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**అమరావతి,మార్చి 23 :**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్థరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..

# తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్

**చెన్నై,మార్చి 23 :**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమవారం పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాల యంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభాగం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు. సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయించారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది. సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు



**హైదరాబాద్,మార్చి 23 :** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ. 40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ. 4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం.

# ఉపకాల్వలు పూర్తిచేసి రైతులను ఆదుకోండి..

**● చెరువుకుంటలను పునరుద్ధరించండి అసెంబ్లీలో గలమెత్తిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....**

**మార్చి23ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం :**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టులు నిర్మించుకోవడంతో పాటు నీళ్లు తీసుకోవడం జరిగిందని, ఉపకాల్వలు లేకపోవడంతో రైతులకు సాగునీటి గోస ఏర్పడుతుందని, వెంటనే ఉప కాల్వలు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.అసెంబ్లీలో సాగునీటి రంగం పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కు మల్లన్నసాగర్ కొండపోచమ్మ ద్వారా సాగునీళ్లు అందుతాయన్నారు.గత ప్రభుత్వం లోనే ప్రధాన కాలువలు పూర్తి అయినప్పటికీ ఉపకాల్వలు పూర్తి కాకపోవడంతో రైతులకు చాలా ఇబ్బంది ఎదురవుతున్నాయని సాగునీటి



సమస్యలు ఎదురవుతున్నాయి.గతంలో తక్కువ నష్టపరిహారం ఉండడంతో రైతులు అంగీకరించకపోవడంతో కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందని, ప్రభుత్వం చొరవ చూపి పెరిగిన రిజిస్ట్రేషన్ వేల్యూ ప్రకారం వారికి నష్ట పరిహారం అందిస్తే వారు ముందుకు రావడం జరుగుతుందన్నారు.కోర్టు కేసులు,భూసేకరణ, నష్ట పరిహారం సమస్యలు త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన కోరారు.అలాగే ఇర్కోడు ఎత్తిపోతల పథకం కు నిధులున్నా పనులు పూర్తి చేయకపోవడంతో రైతులకు అన్యాయం జరుగుతుందని, వెంటనే మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపాలని ఆయన కోరారు..అలాగే కాలువలలో పూడిక తీత కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను పునరుదించడం జరిగిందని గత మూడు నాలుగు సంవత్సరాలుగా పనులు జరగకపోవడంతో పిచ్చి మొక్కలతో చెరువు కుంటలు నిండిపోయాయని నిధులు మంజూరు చేసి చెరువుకుంటలు బాగు చేయాలని ఆయన కోరారు..

# విద్యార్థుల ప్రతిభ వెలికితీతకు చాణక్యలో క్యాట్ పరీక్ష

**● పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్**

**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య హై స్కూల్లో సోమవారం సీ–క్యాట్ (చాణక్య కంప్లీట్ అకాడమిక్ అచీవ్మెంట్ టెస్ట్ ) పేరుతో టాలెంట్ పరీక్షను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలోని సహజ ప్రతిభను గుర్తించి, వారి విద్యా సామర్థ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పరీక్షను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సీ–క్యాట్ పరీక్ష విద్యార్థుల ప్రతిభను అంచనా వేయడానికి ఒక ఉత్తమ వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందించడంతో పాటు పాఠశాల ఫీజుల్లో రాయితీలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వారి భవిష్యత్తును మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఈ పరీక్షలో మండలంలోని వివిధ



పాఠశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతం చేశారు.ఈ తరహా టాలెంట్ పరీక్షలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

# రేపు కలెక్టరేట్ వద్ద టీపిటిఎఫ్ నిరసన ప్రదర్శన

**● టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు**

**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 24.:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండ్ తో పాటు ఉపాధ్యాయుల ఇతర ఆరు డిమాండ్ల సాధన కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం(ఐడిఓసి)ఎదుట మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబోయే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు కోరారు.ఈ సందర్భంగా ఆళ్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ! ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కొరకు అధికార పార్టీ



మేనిఫెస్టోలో పెట్టిన విధంగా,రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టు కనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని,పిఆర్సి ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని,2003 డిఎస్సి టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, టీచర్ల పెండింగ్ బిల్లులు,పెండింగ్ డీఏలు విడుదల చేయాలని,విద్యా రంగంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేయాలని,వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ,మోడల్ స్కూల్స్,గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని సిఆర్టిలకు,రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోతాటి బిక్షమయ్య బి.శ్రీను,బి,చిన్న,బి రవి,నీలావతి,స్వరూప,కొమరం లాలయ్య, వసంత,ఈశ్వరి,రవి కుమార్, వెంకటరమణ ,సుజాత, పాయం ప్రసాదరావు,రామయ్య,రమేష్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ మహాత్మా జ్యోతి బాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మిక తనికి..

**సిద్దిపేట్, మార్చి 23, ప్రజావాణి:**వర్గల్ మండలంలోని మహాత్మా జ్యోతి బాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కిచెన్ గార్డెన్ బెండకాయ, ఆకుకూరలు, టమాటా పరిశీలించారు. అలాగే మల్లె చెట్లు వివిధ పూలను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు. వేసవి కాలం దృష్టా నీరు బాగా పెట్టాలని గురుకుల వాతావరణం చెట్లతో చాలా ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు. ఆహార పదార్థాలు అన్నం, వంకాయ, పాలకూర పప్పు, రసం, గుడ్డు, పెరుగు లను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ రోజు విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు పంపిణీ చేసి రుచికరంగా వండే విధంగా చూసుకోవాలని అలాగే చేసిన ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయేలా వండాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన చేసి భోజనం చేశారు. రోజు భోజనం ఇలాగే ఉంటుందా, రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఎలా ఉంటుందని వసతుల విషయం లో ఏమైనా లోపాలు ఉన్నాయా అని ఆరా తీశారు. మెనూ ప్రకారం అందిస్తున్నట్లు కొన్ని మైనర్ రిపేర్లు ఉన్నట్లు విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. ఆహారం బాగా తినాలని మంచి



అలవాట్లు, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పారవెయ్యకూడదని శుభ్రంగా తినాలని విద్యార్థులకు సూచించారు. కూరల నాణ్యత పెంచి రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ రూమ్ సరుకులు తనికి చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని బియ్యం, పప్పులు ఇతరత్ర సామాగ్రి చెడిపోకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.





# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి...

**● వివిధ ప్రాంతాల ప్రజల నుండి 52 అర్జీల స్వీకరణ.**
**● స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు.**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 23:**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 52 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అందులో రెవిన్యూ శాఖ 39 , డివిజనల్ పంచాయతీ 5 జిల్లా మేనేజర్ సివిల్ సప్లై , జిల్లా గ్రామీణ అభివృద్ధి , ఎంప్లాయిమెంట్ , సివిల్ కోర్టు , లీగల్ సర్వీస్ అథారిటీ , జిల్లా మార్కెటింగ్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ వన్ , ఈ ఈ పంచాయతీ రాజ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి , జిల్లా నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి నిర్వహణ



**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 24:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది.మండల కేంద్రంలోని భగత్ సింగ్ సెంటర్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రేసు ఎల్లయ్య మాట్లాడుతూ, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని తెలిపారు. అసమానతలు లేని సమాజ స్థాపన కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని, ప్రస్తుతం కొంతమంది చేతుల్లో నలిగిపోతున్న దేశానికి విముక్తి కలిగించేందుకు యువత నడుం బిగించాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అన్ని రంగాల్లో విజయం సాధించే దిశగా యువత కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు, ఏఐటీసియూ మండల కార్యదర్శి కుంట సహదేవ్, సిపిఐ మండల నాయకులు మద్దెల వెంకటేశ్వర్లు, నరెడ్ల శివ, మలిపెద్ది లాజరు, కుంట వినయ్, రేసు సూరిబాబు, గోగుల గణేష్, నల్లమాసు అజయ్, దూకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శనగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సంతోష్ పటేల్..

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 23:**కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలో సోమవారం రోజున శనగ కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సంతోష్ పటేల్, మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో




గ్రామ ప్రజలు, రైతులు మరి స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రభుత్వ కొనుగోలు కేంద్రల ద్వారా మద్దతు ధర రూపాయలు 5875/ప్రకటించిందని కాబట్టి ఎవరు కూడా దళారులకు అమ్ముకోవద్దని అన్నారు.. అలాగే రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మరియు రైతుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# మూగ జీవులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి



**● గ్రామ సర్పంచ్ కపిల్**

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 23 :** రైతులందరూ మూగజీవులకు గాలికుంటు వ్యాధి నిరోధక తప్పనిసరి వేయించాలని సావర్ గావ్ సర్పంచ్ కపిల్ అన్నారు. పశువైద్య శాఖ గోపాలమిత్ర కలిసి పలు పశువులకు గాలి కుంటు నిరోధక టీకాలు వేశారు. ఆవులకు, దూడలకు, బర్రెలకు, గేదెలతోపాటు ఆయా రకాల మూగజీవులకు గాలి కుంటు వ్యాధి నుంచి రక్షించవలసిన అవసరం మన అందరిపై ఉందని, పశు వైద్య శాఖ ద్వారా గ్రామాల వారిగా కొనసాగే ఇట్టి టీకాల కార్యక్రమాన్ని పశువుల పెంపకదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కపిల్ అన్నారు. వారితోపాటు కార్యదర్శి రవి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ ముట్టడి.

**● మంథని మండల మరియు పట్టణ బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు.**



**మంథని. మన ప్రజావాణి.** అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం నాటి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్లకుండా మంతిని మండల బిజెపి నాయకులను ముందస్తుగా ఆదివారం రాత్రి ఒంటి గంట తర్వాత పోలీసులు అరెస్ట్ చేశారు ప్రతిపక్ష నాయకుల గొంతులను అణిచివేస్తూ ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ప్రజా పాలన.. ప్రజా వ్యతిరేక పాలన.. పోలీసుల నిర్బంధ పాలన.. అని మంతని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ అన్నారు పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ రేపాక శంకర్ ఎడ్ల సాగర్ శ్రవణ్ అరుణ్ బూడిద విష్ణు తదితరులు ఉన్నారు

# ప్రశాంతమైన వాతావరణంలో 10 పరీక్షలు నిర్వహించాలి...

**● స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు.**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 23:**పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు యాదగిరి గుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు , విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా,ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు , విద్యుత్ , ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటిన కృష్ణవేణి విద్యార్థులు



**రాయికల్:మార్చి 23 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఢిల్లీ వారిచే ఫిబ్రవరి 14న నిర్వహించిన ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ పరీక్షల్లో ఏ.ప్రజ్వల్(5వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్, ఆర్.శ్రావణ్(9వ తరగతి) రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించారు. కాగా వీరిని ఈనెల 25 న హైదరాబాద్ రవీంద్ర భారతి లో రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ జయప్రకాశ్ నారాయణ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతి రావు,ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు,ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ కల్పించాలి...

● అసెంబ్లీలో గలమిప్పిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 23:** సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఉద్భవించిన గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అసెంబ్లీలో ప్రస్తావించారు. ఉబార్ , ఓలా , స్విగ్గి , జోమోటో వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సేవలు అందిస్తున్న యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎండ , వాన , పగలు , రాత్రి అనే తేడా లేకుండా ప్రజల అవసరాలను తీర్చడంలో గిగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి సరైన ఉద్యోగ భద్రత లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునే నాథుడు లేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఆరోగ్య భీమా , పెన్షన్ , ప్రమాద భీమా వంటి కనీస సామాజిక భద్రతా సౌకర్యాలు వీరికి అందడం లేదు. గిగ్ వర్కర్లను కేవలం భాగ స్వాములు గానే చూడ కుండా , వారిని కార్మికులుగా గుర్తించి ప్రత్యేక విధానాలను రూపొందించాలి. వారికి వర్తించేలా ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమా పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. సమాజంలో అంతర్భాగంగా ఉన్న ఈ అసంఘటిత రంగ కార్మికుల కష్టాన్ని గుర్తించి , ప్రభుత్వం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

## ఘనంగా ప్రపంచ జల వాతావరణ దినోత్సవ వేడుకలు



**రాయికల్:మార్చి 23(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం (మార్చి 22) ప్రపంచ వాతావరణ దినోత్సవం (మార్చి 23) వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ నీటి సంరక్షణ గురించి మాట్లాడుతూ వాతావరణ మార్పులు,నీటి సంరక్షణ,వేసవి దృష్ట్యా ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వాడుకోవాలని, భూగర్భ జల మట్టాలను పెంచేందుకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను వివరించారు.వాతావరణ రక్షణ గురించి జీవశాస్త్ర ఉపాధ్యాయులు బొమ్మకంటి రవికుమార్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, గ్లోబల్ వార్మింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు.మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు చిన్నతనం నుండే పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలని, నీటిని వృధా చేయకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్జీసీ) సభ్యులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు వసంతరావు,రాజశేఖర్, మహేష్,ఆనంద్,రాజన్న, రజిత,మల్లారెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్, జీవన్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృధా కావడంతో సర్పంచ్ కపిల్ దగ్గరుండి మరమ్మత్తులు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 23:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని సావర్గావ్ గ్రామంలో చాలా రోజుల క్రితం నుండి రోడ్డుపై నీరు వృధాగా నేల పాలు అవుతున్నాయి.. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, సర్పంచ్ కపిల్ దృష్టికి రాగానే సర్పంచ్ దగ్గరుండి ప్రజలకు దక్కాల్సిన నీరు నేలపాలు అవుతున్నాయని, దగ్గర ఉంది. పైపు లైన్ చేయించి నీరు వృధా కాకుండా మరమ్మత్తులు చేయించారు.. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.. మీలాంటి నాయకుడు కోసం ఎదురు చూస్తున్నామని అని అన్నారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... ప్రజా సేవ చేయడం నా అదృష్టం అని అన్నారు.. ప్రజాసేవ కోసమే పట్టణాన్ని వదిలేసి గ్రామానికి వచ్చానని అన్నారు.. మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి ముందు ఉంచుతానని సర్పంచ్ కపిల్ మాట్లాడడం జరిగింది...

## శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య కళ్యాణానికి ఆహ్వానం



**సిరిసిల్ల /ప్రజావాణి :** భక్తి భావంతో నిండిన వాతావరణంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్ర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వానాలు అందజేస్తున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మమత దంపతులకు దేవస్థానం నిర్వాహకులు ఘనంగా ఆహ్వానం అందించారు .శ్రీ భక్త ఆంజనేయ స్వామి శివ శివ పంచాయతన దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ మహోత్సవానికి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా దేవస్థానం ఫౌండేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.రాబోయే ఈ దివ్య కళ్యాణ మహోత్సవం భక్తుల కోలాహలంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా జరగనుందని నిర్వాహకులు తెలిపారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతి సమ్మేళనంగా నిలిచే ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

## పలాస ఉద్దాన బొడ్డపాడు గ్రామంలో విజయవంతమైన భగత్ సింగ్, వర్ధంతి సభ

● కార్మిక వర్గ జెండాను ఆవిష్కరించిన లిబరేషన్ పార్టీ నేత మద్దెల మద్దిల మల్లేశ్వరరావు






**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్బంగా బొడ్డపాడు యువజన సంఘశీ 73 వ వార్షికోత్సవంలో బాగంగా కార్మిక వర్గ పతాకాన్ని సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వర రావు చేతులు మీదుగా ఆవిష్కరించి,భగత్ సింగ్ చిత్ర పఠానికి పూలమాలలు వేసారు.యువజన సంఘం పతాకానికి సంఘం కార్యధర్శి యమ్ నారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.అలాగే ప్రజా కళామండలి నాయకులు కొర్రాయి నీలకంఠం బృందంచే గీతాలాపనలు చేసారు. గ్రామంలో అమరవీరుల స్మారక మందిరంలో అతి పిన్న వయస్సులో ఉరికంబాన్ని ముద్దాడిన కామ్రేడ్ భగత్ సింగ్ లతో పాటు రాజగురు, సుఖదేవ్ మరియు కామ్రేడ్ చంద్రశేఖర్ లకు స్మరించు కుంటూ నివాళులు, అర్పించారు .స్వాతంత్ర ఉద్యమంలో అమరులైన వీరులందరికి నివాళలు అర్పించుకుంటూ వారి స్ఫూర్తితో తో మరిన్ని భలమైన ఉద్యమాలు చేపడుతూ ముందుకు సాగాలని ,భవిష్యత్ తరం దీన్ని ముందుకు తీసుకుపోవాలని సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు పిలుపు నిచ్చారు.. అదే స్ఫూర్తితో ముందుకు సాగు తున్న బొడ్డపాడు యువజన సంఘం, కమ్యునిస్టు వడిలో పుట్టిన ఈ సంఘం భగత్ సింగ్ వార సత్వాన్ని ముందుకు తీసుకుపోగలదని సిపిఐ యంయల్ న్యూ డెమొక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాదవ రావు ఆషా భావం వ్యక్తం చేసారు.ఇరాన్,క్యూభా లాంటివి చిన్న చిన్న దేశాల పైన ఇజ్రాయిల్ ,అమెరికన్నా సామ్రజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిహోడబ్ల్యు, స్వేచ్చా మహిళా సంఘం, ఐప్వా నాయకులు పి.కుసుమ,పి.నాగమణి,పి.సుందరమ్మ లతో పాటుయమ్ తులసమ్మ,తామాడ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజీవ్ గారి ఆధ్వర్యంలో సామేటేరియన్ ఫర్ ద నేషన్ వారు హ్యుందాయ్ వారి ద్వారా ఇచ్చినటువంటి ల్యాబ్ ఎక్విప్మెంట్ మరియు ల్యాబ్ పరికరాల కోసం యలం రామకృష్ణ గారు డొనేట్ చేసిన ఎయిర్ కండిషన్ అదే విధంగా మైక్రోసాఫ్ట్ గో సంస్థల పాత బిల్డింగ్ నకు రంగులు వెయ్యడం జరిగింది

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 23 :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజీవ్ గారి ఆధ్వర్యంలో సమ్మటేరియన్ ఫర్ ద నేషన్ వారు హ్యుందాయ్ వారిద్వారా ఇచ్చినటువంటి ల్యాబ్ ఎక్విప్మెంట్ మరియు ల్యాబ్ పరికరాల కోసం యాలం రామకృష్ణ గారు డొనేట్ చేసిన ఎయిర్ కండిషన్ అదేవిధంగా మైక్రోసాఫ్ట్ గో సంస్థల పాత బిల్డింగ్ నకు రంగులు వేయించడం జరిగింది, వీటిని గౌరవ గ్రామ పెద్దల ద్వారా ఈరోజు ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రానిజ లో డాక్టర్ గారు స్టాఫ్ బాగా పని చేస్తున్నారు అని కొనియాడారు, పై ల్యాబ్ పరికరాలు, (మిషన్స్), అలాగే ఎయిర్ కండిషన్ ఇచ్చిన దాత యాలం రామకృష్ణ గారిని చీ+రా రాము గారిని అభినందించారు ల్యాబ్ టెస్ట్ లు అన్నీ కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దాతలు రాము గారు, యాలం రామకృష్ణ గారిని సన్మానిచటం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు యడవల్లి భాస్కర్ గారు, , మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు గారు , తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చెలికాని ఉమా గారు తెలుగుదేశం పార్టీ మండలం కోశాధికారి సోమక సత్యనారాయణ గారు ఆవుల మరియదాసు దీ కొండ గంగాధర్ గారు సూర్య చంద్రరావు లంబు వాసు గారు, బందారు శివయ్య గారు పాత్రికేయ మిత్రులు కోట బాబురావు గారు సత్యనారాయణ గారు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు









## విద్యార్థుల్లో ఉత్తేజం నింపిన మోటివేషన్ క్లాస్



**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా మర్చి 23:** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల ప్రిన్సిపాల్ టి. రామాంజినేయ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్ దాసరి రామ్మూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అలాగే స్పెషల్ బ్రాంచ్ పోలీస్ ఆఫీసర్ మరియు వివేకానంద ఫౌండేషన్ ఆర్గనైజర్ భాను , లెర్న్ లిఫ్ట్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంజనా , ఐఏఎస్ ఆస్పరెంట్ బాలాజీ గ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు.ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో వివరంగా తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పడే కష్టాన్ని గుర్తించి, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు.భాను మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం అవసరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందించేందుకు వివేకానంద ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సంజనా విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా ఎంతో అవసరమని చెప్పి, ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కొత్త విషయాలు నేర్చుకోవడం, సాంకేతిక పరిజ్ఞానం మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఐఏఎస్ ఆస్పరెంట్ బాలాజీ తన అనుభవాలను పంచుకుంటూ సివిల్స్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే చిన్నప్పటి నుంచే పునాది బలంగా ఉండాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టి. రామాంజినేయ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని తెలిపారు. స్కూల్ సిబ్బంది, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఆదిలక్ష్మి, శ్రీనివాస్ , తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు మోటివేషన్ క్లాస్ ద్వారా ప్రేరణ పొందామని, చదువులో మరింత కృషి చేయాలని సంకల్పించామని తెలిపారు.

## గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

■ మాత శిశు ఆరోగ్య కేంద్రం లో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలుఅందించాలి..

■ జిల్లా కలెక్టర్ కె. హైమావతి







**సిద్దిపేట్, మార్చి 23, ప్రజావాణి:** మాత శిశు ఆరోగ్య కేంద్రం లో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు.సోమవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిరుపేద గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యం అందించడం కోసం ఆసుపత్రి భవనంతో పాటు అన్ని రకాల సదుపాయాల నుకల్పించిందని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోనీ డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరు గర్భిణీలకు ఓపికగా వైద్యం చెయ్యాలని ఆదేశించారు.ఆసుపత్రి లోపల అన్ని వార్డులు కలియ తిరిగారు. అప్పుడే పుట్టిన పిల్లలకు టీకా లను సక్రమంగా అందించాలని వార్డులలో గర్భిణీ స్త్రీ, పుట్టిన బిడ్డలకు మంచి వైద్యం అందించాలని ఆదేశించారు.గర్భిణీ స్త్రీలలో మనో ధైర్యం నింపు తూ మంచి ఆహారపు నియమాలు, సహజ ప్రసవాలు జరిగేలా యోగ లాంటి కొన్ని యాక్టివిటీస్ తెలుపాలని డాక్టర్ లకు సూచించారు. సహజ ప్రసవాలు పెంచాలని తప్పనిసరి పరిస్థితి లో మాత్రమే ఆపరేషన్ చెయ్యాలని తెలిపారు.ఆసుపత్రిలో కొంత మంది డాక్టర్లు ఇతర సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని వారి పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ డాక్టర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు పై అధికారి అనుమతి లేనిదే సెలవు తీసుకోవద్దని తప్పనిసరిగా ఆసుపత్రిలో లీవ్ లెటర్ పెట్టాలని తెలిపారు.

# ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి..



**సిద్దిపేట్,మార్చి 23, ప్రజావాణి:** ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిపల్లికి చెందిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా ఆయన సంతాప సభకు హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణలో ఉన్న ప్రతి కళాకారుడు గోసి, గొంగడి వేసుకొని ప్రత్యేక రాష్ట్రం వచ్చేదాకా తమ వంతు బాధ్యత నిర్వర్తించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాంస్కృతిక వారధిని ఏర్పాటు చేసి కొంత మంది కళాకారులకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, వాస్తవంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన ప్రజా కళాకారులను విస్మరించడం తగదని అన్నారు. ప్రస్తుతం కళాకారులు అటు కుటుంబాలను పోషించలేక, ఇటు ప్రభుత్వాలు అక్కున చేర్చుకోలేకసతమతమవుతూ ఆత్మహత్యలతో జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారని అన్నారు.ప్రజా కళాకారుల ఆట,పాట, మాటలతో సిద్ధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కళాకారులను ఆదుకోవడం ప్రజా ప్రభుత్వం బాధ్యతని వెంటనే గిరిపల్లి గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎల్లయ్య, కళాకారులు సిద్దులు, ప్రవీణ్, స్వామి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు ఏకగ్రీవ ఎన్నిక

- నల్లాల శ్రీనివాస్ బిఎస్పి జిల్లా అధ్యక్షులు
- బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**జమ్మికుంట మార్చి 23( ప్రజావాణి)** హుజురాబాద్ లో సోమవారం ఏర్పాటు చేయగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు ను హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురాబాద్ సెగ్మెంట్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారుఈ నియామకం నేటి నుండి అమలులోకివస్తుందనితెలిపారునూతనంగా నియామితులైన డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు నుబి ఎస్ పి జోనల్ ఇంచార్జి దొడ్డే సమ్మయ్య, సీనియర్ నాయకులు దొడ్డే శ్రీనివాస్ మారపల్లి మొగిలయ్య, వేల్పుల మల్లేష్, పల్లె ప్రశాంత్ గౌడ్, కప్పల రవికుమార్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, గిన్నారపు మహేందర్ ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ ఈదునూరి రమేష్, రాచపల్లి రమేష్, దాసరపు మహేందర్ కోరె రంజిత్, బత్తిని సాగర్ మారముల్ల సదయ్య, కండే తిరుపతి మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# రైతుల పక్షాన సిఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు...

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ లు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయం "రైతు భరోసా" నిధులను విడుదల చేశారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో మీటర్ నొక్కి నిధులను విడుదల చేశారు. రైతుల ఖాతాల్లో నిధులు జమకావడం తో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. 45 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలు రైతులందరి ఖాతాల్లో నిధులు చేరి పోతాయని ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , బాలు నాయక్ , చింతకుంట విజయ రామనారావు , యాన్నం శ్రీనివాస్ రెడ్డి , వేముల వీరేశం , అద్దంకి దయాకర్ , బల్మూర్ వెంకట్ తదితరులు పాల్గోన్నారు.

# మున్సిపల్ పరిధిలోని 27వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట మార్చి 23 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని 27వ వార్డులో స్థానిక కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ తో కలిసి వార్డులోని ప్రతి గల్లి సందర్శించి గల్లిలో కొన్ని చోట్ల సిసి రోడ్డు సమస్య ప్రధానంగా తెలిపారు కొన్ని చోట్ల రోడ్డుకు డ్రైన్ కావాలని ఇంకొందరు తమ యొక్క వార్డు నుంచి బయటకు వేరే గల్లిలోకి వెళ్లి పరిస్థితి లేదు చిన్న చిన్న గల్లీలు కొంచెం శుభ్రం చేసి నడిచేందుకు వీలుగా ఉండేలా చూడాలని అంగన్వాడీ కేంద్రం కూడా ఇబ్బంది గా ఉంది అని తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ వార్డులలో కొన్ని చోట్ల సిసి రోడ్డు,డ్రైన్ కు సంబంధించిన పనులకోసం టెండర్ పిలవడం జరిగింది అన్ని పనులు త్వరగా పూర్తిచేయడం కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సి ఎల్ ఆర్ పి గుల్లి,రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ధాబాలు, టిఫిన్ దుకాణాలు రాత్రి 11 గంటలు దాటితే చర్యలు తప్పవు ...

- రాత్రి 11 వరకే ధాబాలకు అనుమతి దాటితే కఠిన చర్యలు
- రాత్రి 11 గంటల తర్వాత టిఫిన్, స్ట్రీట్ ఫుడ్ దుకాణాలకు అనుమతి లేదు..
- అనవసరంగా రాత్రి వేళల్లో సంచరించరాదు...
- కాశీబుగ్గ ఇంచార్జి డీఎస్పీ డీ లక్ష్మణరావు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం దృష్ట్యా,రాత్రి వేళల్లో అనవసర గుంపులు, అశాంతి పరిస్థితులు మరియు నేరాలకు దారితీసే అవకాశాలను నివారించేందుకు ధాబాల నిర్వహణపై కాశీబుగ్గ సబ్ డివిజన్ ఇంచార్జి డీఎస్పీ డి లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు.కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ధాబాల యజమానులు ప్రతిరోజూ రాత్రి 11:00 గంటల లోపు తమ ధాబాలను తప్పనిసరిగా మూసివేయాలి.అనుమతి లేకుండా రాత్రి ఆలస్యంగా ధాబాలను నిర్వహించడం, కస్టమర్లను అనుమతించడం చట్టపరమైన చర్యలకు గురికావచ్చన్నారు.రాత్రి 11 గంటల తర్వాత టిఫిన్ సెంటర్లు, స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు తెరిచి ఉంచరాదని,ప్రతిరోజు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..అదేవిధంగా, రాత్రి 11 గంటల తర్వాత ఎటువంటి అత్యవసర కారణం లేకుండా ప్రజలు అనవసరంగా సంచరించరాదు. రాత్రి వేళల్లో సినిమాలకు వెళ్లిన వ్యక్తులు తిరుగు ప్రయాణంలో సినిమా టికెట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలి.ధాబాల వద్ద మద్యం క్రయ విక్రయాలు,సేవించడం, మాదక ద్రవ్యాల వినియోగం, అనవసర గుంపులు చేరడం, శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి కార్యకలాపాలను కఠినంగా నిషేధించడమైనది.ధాబాల యజమానులు తమ ప్రాంగణంలో ఇలాంటి అక్రమ చర్యలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, సిబ్బంది వివరాలను నమోదు చేయాలన్నారు.అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆదేశాలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ లక్ష్మణ రావు హెచ్చరించారు.

# సాటా ఆధ్వర్యంలో ఉగాది,రంజాన్ వేడుకలు

**రాయికల్:మార్చి 23 (ప్రజావాణి):** సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో సౌదీ అరేబియా తెలుగు సంఘం (సాటా) ఆధ్వర్యంలో ఉగాది,రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసే విధంగా ఉగాది,రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాటా రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, టాసా సౌదీ అరేబియా అధ్యక్షులు స్వామి స్వర్ణలత లు మాట్లాడుతూ.... ఉగాది, రంజాన్ పండగలను కలిసి జరుపుకోవడం అభినందనీయమన్నారు.ఈ వేడుకలను కేవలం పండగలకే పరిమితం కాకుండా రియాద్ తెలుగు సమాజాన్ని మరింత దగ్గర చేసేందుకు ఐక్యతను బలోపేతం చేసేందుకు వేదికగా నిలిచాయని పేర్కొన్నారు.తెలుగు సంఘాలు వేర్వేరైనా మనందరం తెలుగు వారమే భారతీయులైన భావనతో ముందుకు సాగాలన్నారు. వేదికపై పండితులు మురళి ఆధ్వర్యంలో శ్రీ పరాభావనామ సంవత్సర పంచాంగ శ్రవణం,ఇమామ్ ముజామ్మల్ రంజాన్ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో సాటా ఫౌండర్



మల్లేశన్,సాటా రియాద్ కోర్ టీం సభ్యులు, శర్వాణి విద్యాధరణి,కోకిల ఒత్లూరి,ప్రీతిచౌహాన్,మహమ్మద్ నూరుద్దీన్, యోగేశ్వరరావు,వీరవల్లి,సింగ నరేష్ కుమార్,అహ్మద్ అబ్దుల్ కరీం,మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్,మిధున సురేష్, ముదిగొండ శంకర్,మురళీ క్రిష్ణ బూసి,లోకేష్ తాళ్ల,అబ్దుల్ నయీం ఖయ్యూమ్,అయాజ్,ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్,అహ్మద్




మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం),ఫణి కుమార్ అయ్యగారి,పెంటపాటి చరణ్ మహమ్మద్ కమిల్,దూడం సంజీవ్,శేఖర్ పదాల తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో భువనగిరి ఎమ్మెల్యే గళం...

- బస్వాపూర్ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి.
- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.134 కోట్లు నిధులు కేటాయించాలి.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 23:** బస్వాపురం ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై సోమవారం రోజు అసెంబ్లీలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన గళం వినిపించారు. బస్వాపురం ప్రాజెక్టు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీలు , అసంపూర్తి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, దీంతో పెండింగ్ లో ఉన్న పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పలుమార్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షలు చేసి కొంతవరకు ఇప్పటికే పరిష్కార చర్యలు తీసుకున్నమన్నారు.రూ.30 కోట్ల వరకు నిర్వాసితులకు పరిహారం చెల్లించారని తెలిపారు. దీంతో కొంత మేరకు రిజర్వాయర్ లో నీళ్లు నింపే అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వరంగల్–హైదరాబాద్ మార్గంలో రాయగిరి వద్ద బైపాస్ రోడ్డు కటింగ్ చేసి కల్వర్టు నిర్మించడం ద్వారా కాలువకు నీళ్లు విడుదల చేసే మార్గం సుగమం చేశారన్నారు. దీంతో బునాది గాని కాలువలోకి గోదావరి నీళ్లు పారుతూ భువనగిరి , వలిగొండ మండలాల్లోని 20కి పైగా చెరువులు , కుంటలు నిండే అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు చెబుతున్నామని తెలిపారు. అయితే అక్కడక్కడ కాలువలపై ఓటీలు , ఫీడర్ కెనాల్స్ నిర్మించాల్సి ఉందన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.134 కోట్లు పెండింగ్ నిధులు ఇవ్వాల్సి ఉందని , వాటిని విడుదల చేసి నిర్వాసితులను ఆదుకుని , రైతులకు సాగునీటిని అందించి మేలు చేయాలని కోరారు. ఇటు భువనగిరి–నల్లగొండ మార్గంలో బస్వాపురం కెనాల్ అసంపూర్తి పనులు పూర్తి చేస్తే వలిగొండ మీదుగా రామన్న పేట , చిట్యాల వరకు గోదావరి నీళ్లు వెలుతాయని అందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవో










**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 23):** ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 28న నిర్వహించనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు ఈనెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రత్యేక పాసులు జారీ చేసి, రద్దీ తగ్గించే విధంగా పరిమిత సంఖ్యలోనే వ్యక్తులను అనుమతించాలని ఆదేశించారు.దేవాలయ స్థానాచారులతో చర్చించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిమిషా–నిమిషం ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమంత్రి దైవ దర్శనం అనంతరం భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసి, తదనంతరం మిథిలా స్టేడియంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిఐపీలు, వీఐపీలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని, వారికి ప్రత్యేక లైజనింగ్ అధికారులను నియమించాలని సూచించారు. కళ్యాణ అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు లంచ్ ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత పాత్రికేయుల సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని తెలిపారు.ప్రతి సంవత్సరం కళ్యాణం అనంతరం తలంబ్రాలు కోసం భక్తులు కల్యాణ మండపంపైకి రావడానికి ప్రయత్నించే పరిస్థితులు ఉండటం గమనించి, ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూముల వివరాలు, దేవస్థానంలో ఉన్న సమస్యలు, భద్రాచలం పట్టణానికి సంబంధించిన కీలక అంశాలపై పూర్తి సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం, ఆలయ అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే కార్యక్రమాలు కావున అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. మిథిలా స్టేడియం, ఆలయ పరిసర ప్రాంతాల్లో జనసమ్మర్ధాన్ని దృష్టిలో ఉంచుకుని బారికేడింగ్, క్యూలైన్లు, ప్రత్యేక ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని, పోలీసు శాఖతో సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వివిఐపీలు, వీఐపీలకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రత్యేక బృందాలను నియమిస్తున్నామని తెలిపారు.సంబంధిత శాఖలన్నీ తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, కార్యక్రమాలన్నింటినీ సమయానికి పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, దేవస్థాన ఈఈ రవీందర్, తాసిల్దార్ వెంకటరమణ, పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ఇటుక బట్టీల దందా...

- వాయు కాలుష్యంతో నరకం చూస్తున్న ప్రజలు
- ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీల ఏర్పాటు
- అనుమతి లేని, బట్టీలపై చర్యలేవి...?
- నిబంధనలను పట్టించుకోని బట్టీలను తక్షణమే సీజ్ చేయాలి.
- జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓకు సామాజిక సేవకులు కర్నె బాబురావు వినతి



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 23):** జిల్లాలో ఇటుక బట్టీల జోరుగా దందా నడుస్తున్నాయి. అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల ఏర్పాటుతో సమీప గ్రామాల ప్రజలు వాయుకాలుష్యంతో నరకం చూస్తున్నారని, యదేచ్ఛగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ, సామాజిక సేవకులు కర్నె బాబురావు సోమవారం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓకు వేరువేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ వాస్తవానికి ఇటుక బట్టి నిర్వహణకు "భూగర్భగనులు, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయితీరాజ్" అటవీ కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖ, నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని, ముందుగా మైనింగ్ నుండి బ్రిక్లిన్ సర్టిఫికెట్, తీసుకొని వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా తాసిల్దార్ నుంచి అనుమతి తీసుకుని నాలా వచ్చిన తర్వాత బట్టిలను ఏర్పాటు చేసుకోవాలని, కానీ ఇటుకబట్టీల నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా ధనారనే ద్వేయంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతుల్లేకుండా కొనసాగుతూ కలుషిత వాతావరణానికి కారణమవుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవటంలో అధికారులు తాత్సారమెందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని, బాబురావు ప్రశ్నించారు. ఇటుక బట్టీల నిర్వహణతో మొండికుంట, తుమ్మల చెరువు, సర్వాయిపాడు బంజర, గొల్లగూడెం, సీతారాంపురం గ్రామాల ప్రజలు వాతావరణ కాలుష్యంతో తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా కనీస పట్టింపు లేదని వాపోయారు. ఇటుక బట్టీల యజమానుల నిర్వాకంతో వ్యవసాయ పంటలు కూడా ద్వంసమవుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో అక్రమంగా బట్టీలు నిర్వహిస్తున్నా, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండటం వెనుక ఆంతర్యమేంటో చెప్పాలన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ భూమిలోఇష్టారాజ్యంగా బట్టీలు నడుపుతుండగా, ఈదురు గాలులకు బూడిద ఇళ్ళలోని నీటిపై పడుతుండగా, అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. దీనిపై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేశామని, స్పందన కరువు వవ్వటంతో ప్రజావాణిలో ఐటీడీఏ పీవో, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. గ్రామాలలో రోజు రోజుకు ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం పలుశాఖల నుండి తీసుకున్న అనుమతుల మేరకు కాకుండా ఇష్టానుసారంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా అటు వైపు కన్నెత్తి చూసే తీరిక అధికారులకు లేకపోవడంతో, బట్టీలయజమానులు ఆడిందే ఆటగా తయారైందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడినా, చిన్న పిల్లల చేత పని చేయిస్తూ బాల కార్మిక చట్టాలను తుంగలో తొక్కినా ఎవరూ పట్టించుకోకుండా, ఇక్కడ పనిచేసే కార్మి కులకు కనీస సౌకర్యాలు కలిపించకుండా వలస కార్మికులతో పెట్టి చాకిరీ చేయించుకోవడంతో కార్మికులు దుర్భర జీవి తాలు గడుపుతున్నారని, పని చేసిన కడుపునిండా తిండి నింపకుండా పిల్లల్ని సైతం బాల కార్మికులుగా మారుస్తున్నారన్నారు. వారి బాల్యాన్ని ఇటుక బట్టీల్లో బందీ చేస్తూ చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్ష ణ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరె త్తినట్లుగా వ్యవహరిస్తూ ఇటుక బట్టీల వ్యాపారులకు అండదండగా అంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఇదిలా ఉంటే రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఉండడంతో వాటికి వినియోగించే బూడిద, బొగ్గు, ఊక పదార్థాలను వినియో గించడంతో పూర్తిగా వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ఇటుక బట్టీల కాల్చడం కోసం కలప అక్రమరవాణా యథేచ్ఛగా కొనసాగుతుందన్నారు. టన్నుల కొద్దీ కలపను ఇటుక బట్టీలకు తరలతున్న కనీసం ఫారెస్ట్ అధికారులకు పట్టింపేలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇటుక బట్టీల దందాపై కొరడా జూలిపించి అనధికార బట్టీలపై చర్యలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మార్చి23(మన సమగ్ర ప్రజావాణి): -**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రఘునందన్ రావు గారు ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని,ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్,అరుణ్ గౌడ్,సుమన్, రంగస్వామి,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ అమరవీరులను స్మరించుకుంటూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరటిపండ్ల పంపిణీ

- అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న



**జమ్మికుంట మార్చి 23 ( ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా,వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి లో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్.సుఖ్ దేవ్,రాజుగుర్ లు నేడు అమరులైన దినంవారిని స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పించి అనంతరం గ్రామ ప్రజలకు అరటిపండ్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూభారత దేశ స్వాతంత్రం కోసం తమ విలువైన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన అమరవీరులుభగత్.సింగ్.సుకుదేవ్, రాజు గురు లు నేడు ఉరి తీయబడ్డారువారిని స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పించినామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామమాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ఆర్యవైశ్య మహాసభ వీణవంక మండల ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా,మాజీ ఉప సర్పంచ్.బండారిరాజమౌళిఎలుబాక శంకరయ్య,ముక్తవరం శ్రీధరాచార్యులుముద్దసాని రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలి: సీఐటీయూ రాష్ట్ర నాయకులు చినపాక లక్ష్మీనారాయణ



**నాగార్జున సాగర్/ప్రజావాణి/మార్చి 23 :**భారతదేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబంపై ఉయ్యాల ఊగిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గుర్రంపోడు మండల కేంద్రంలో సీఐటీయు మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బ్రిటిష్ వలస పాలన, దోపిడీపై జరిగిన పోరాటంలో ఈ ముగ్గురు వీరుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే పరిణితి చెందిన విప్లవకారుడిగా మారారని, మతం, సామ్రాజ్యవాదం పట్ల ఆయనకు స్పష్టమైన అవగాహన ఉండేదని గుర్తు చేశారు. ఎన్నో త్యాగాలతో బ్రిటిష్ దొరలను తరిమికొట్టిన భారత ప్రజలను విస్మరించి, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి మోకరిల్లుతోందని ఆయన విమర్శించారు."అంతరాలు, వివక్షలు లేని, శ్రమ దోపిడీ లేని సమ సమాజం కోసం పోరాడిన భగత్ సింగ్ నిజమైన దేశభక్తుడు. ఏదైనా నమ్మే ముందు ప్రశ్నించాలని, విచక్షణతో ఆలోచించాలని ఆయన బోధించారు. మతం మనిషి బలహీనతకు సంకేతమని, మనుషులను విడదీసే వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు," అని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం పాలకులు మారడం కాదు, కార్మికుడు, రైతు, సామాన్యుడు దోపిడీకి గురికాకుండా ఉండటమేనని, ఆ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు వనమాల కామేశ్వర్, సీఐటీయు మండల కన్వీనర్ పగిడిమర్రి సర్వయ్య, నాయకులు జ్వాలాము యాదయ్య, నీల ఆంజనేయులు, సైదులు, క్రాంతి, పార్వతమ్మ, ముత్తమ్మ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి శ్రీ శ్రీ శ్రీ (పెద్దమ్మ) రాజ రాజేశ్వరి దేవి 5 వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందచేత....



**మార్చి 23 ప్రజావాణి చేగుంట మండలం :**చేగుంట మండలంలోని బోనాల గ్రామంలో ఈ నెల 27 నుండి 31 వ తేదీ వరకు జరిగే శ్రీశ్రీశ్రీ (పెద్దమ్మ) రాజరాజేశ్వరి దేవి 5వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందచేసిన దేశమైన జనార్ధన్,అధ్యక్షులు నర్ర గణేష్,మురడి బిక్షపతి,అబ్రమైన రవి కుమార్,నర్ర భూపతి,నర్సింలు,తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ బోనాల గ్రామ అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు ఆహ్వాన పత్రిక దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి అందచేయడం జరిగింది.

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.






**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చి23:**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి,అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని,అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ,పంచాయతీ రాజ్,గృహ నిర్మాణము డీఆర్‌డీఏ,ప్రణాళిక శాఖ,భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి,గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి,ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల,మున్సిపాలిటీ,జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు .ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని,ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి,జడ్.పి సి ఇ ఓ సుధీర్,డి ఆర్ ఓ మంగీ లాల్,ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర దళితుల సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు



**మన ప్రజావాణి పుంగనూరు, మార్చి 23**

ఏపీ రాష్ట్ర దళితుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల సమన్వయంతో పుంగనూరులోని బీఎంఎస్ క్లబ్‌లో నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. శంకరప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా యూత్ అధ్యక్షుడిగా కే. రాజును, పలమనేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా సుఖేష్ కుమార్‌ను, వనమలదిన్నెకు చెందిన నాగభూషణంను పుంగనూరు మండల అధ్యక్షుడిగా నియమించినట్లు వెల్లడించారు. సంఘ బలోపేతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనలో సంఘం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెంచిపల్లి కృష్ణప్ప, రాష్ట్ర కార్యదర్శి సి. గంగప్ప, సీనియర్ నాయకులు ఏ. కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. నాగరాజు, జిల్లా కార్యదర్శి మార్లపల్లి సుబ్రహ్మణ్యం, ప్రతాప్, రెడ్డప్ప, జిల్లా జాయింట్ సెక్రటరీ అశోక్, అమ్మిగానిపల్లి అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మ తల్లి దేవాలయం సందర్శన

- దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ రవికిషన్, ఈవో రవి



**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 23:**మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట (చీఎ 363) స్టేజీ వద్ద గల శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించిన దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ రవికిషన్, ఈవో రవి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క దేవాలయాన్ని దేవాదాయశాఖ వారి అద్వర్యంలోకి తీసుకోవాలని వచ్చిన అభ్యర్ధన మేరకు విచారణ చేయుటకు ఇప్పటి వరకు 3 సార్లు ఈ యొక్క దేవాలయానికి వచ్చి తగు సమాచారాన్ని సేకరించడం జరిగిందని, అతి త్వరలో స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వారితో, పై అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా ఈయొక్క దేవాలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకొని భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ, మంత్రి సహకారంతో ఈ యొక్క దేవాలయం మరింత అభివృద్ధి చేయుటకు మావంతు ప్రయత్నం చేస్తామని,అదేవిధంగా ఈ యొక్క దేవాలయం వద్ద పూజా సామగ్రి అమ్మకం కోసం బహిరంగ వేలం (ఓపెన్ టెండర్) నిర్వహిస్తామని, ఎవరైనా తెలియకుండా రహస్యంగా టెండర్లు నిర్వహించుకుంటే అది చెల్లుబాటు కాదని తెలియజేశారు. భక్తుల పై భారంపడకుండా ప్రస్తుతం ఉన్న ఆలయ కమిటీ వారితో పాటు స్థానిక క్యాతనపల్లి మున్సిపాలిటీ, బొక్కలగుట్ట పులిమడుగు గ్రామపంచాయతీ పాలకవర్గాల వారి సమన్వయంతో ఈ యొక్క ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.

# చౌడేపల్లిలో గ్యాస్ దందా... అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం




**చౌడేపల్లి:** మండలంలో వంటగ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ గ్యాస్ దందా సాగుతుందని, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా శబరీష్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో రూ.1200 నుంచి రూ.1500 వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ వినియోగదారులకు సరఫరా చేయాల్సిన సిలిండర్లను ఇతర ప్రాంతాలకు మళ్లిస్తున్నారని ప్రజలు అంటున్నారు. బోయకొండ, రాయల్‌పేట ప్రాంతాల హోటళ్లకు పెద్ద ఎత్తున సిలిండర్లు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్యాస్ కోసం అడిగిన ప్రజలతో ఏజెన్సీ సిబ్బంది నిర్లక్ష్యంగా, దురుసుగా వ్యవహరిస్తున్నారని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవైసీ లేనప్పటికీ సిలిండర్ డెలివరీ చూపిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. 85 ఏళ్ల వృద్ధురాలికి 14 సంవత్సరాల్లో మూడు సిలిండర్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, ఇటీవల తీసుకున్నట్లు రికార్డుల్లో చూపుతున్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ అంశంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను కలసి ఫిర్యాదు చేయడానికి బాధితులు సిద్ధమవుతున్నారని సమాచారం. అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సామాన్యులకు ఇబ్బందులు లేకుండా వంటగ్యాస్ సరఫరా జరిగేలా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చౌడేపల్లిలో గణిత పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 23** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి లో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా సోమవారం గణిత పరీక్షను చౌడేపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాఅధికారి కేశవరెడ్డి తెలియజేశారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేశారు.చౌడేపల్లి లోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో మొత్తం 300 మంది విద్యార్థులు నమోదు కాగా,299 మంది పరీక్షకు హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా విజయవాణి రెసిడెన్షియల్ స్కూల్‌లో 341 మంది విద్యార్థులకు గాను 337 మంది పరీక్ష రాశారు. నలుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు.పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు,విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష రాయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. మొత్తం మీద గణిత పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

## గోపనపల్లి తండాలో భూగర్భ జలాల అక్రమ వినియోగంపై డిప్యూటీ కలెక్టర్ కి ఎంఆర్ఓ కి పిర్యాధు



**శేరిలింగంపల్లి,మార్చి23(మన సమగ్ర ప్రజావాణి):** -నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో కొంతమంది ఇంటి యజమానులు అనుమతి లేకుండా భూగర్భ జలాలను అధికంగా తవ్వి,లారీ నీటి ట్యాంకర్ల ద్వారా వాణిజ్యంగా విక్రయిస్తున్నారు.ఈ అక్రమ కార్యకలాపాల వల్ల భూగర్భ జల మట్టం గణనీయంగా పడిపోతూ,సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నరూ అని తెలిపారు.ముఖ్యంగా బోర్‌వెల్లు ఎండిపోవడం వల్ల ప్రజల దైనందిన జీవితం కష్టసాధ్యంగా మారిందని,ఇది వెంటనే పరిష్కరించాల్సిన సమస్యగా పేర్కొన్నారు.తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టం,2002(డబ్ల్యూ ఏ ఎల్ టి ఏ) మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం,1986 ప్రకారం ఈ విధమైన అక్రమ వినియోగం నిషేధమని ఆయన గుర్తుచేశారు.అయినప్పటికీ కొందరు వ్యక్తులు చట్టాలను పట్టించుకోకుండా ఈ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,గోపనపల్లి తండాలో తనిఖీలు నిర్వహించి,అక్రమంగా నీటిని తవ్వి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్లపు సురేందర్ డిమాండ్ చేశారు.అలాగే భవిష్యత్తులో భూగర్భ జలాల పరిరక్షణకు సమర్థమైన చర్యలు చేపట్టి,స్థానిక ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు..



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారము దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి గారు సమాజంలో సంస్కరణలకు చేసిన సేవలను వివరించారు. ముఖ్యంగా విద్యావ్యాప్తి, శెట్టిబలిజ మహాజన సంఘం ద్వారా సేవలు, బర్మాలో చేసిన సేవలు, దురాచారాల నిర్మూలన, మద్యపాన నిషేధం, బాల్యవివాహాల రద్దు వంటి అంశాలలో ఆయన చేసిన కృషిని ప్రస్తావించారు. అలాగే కులంలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడానికి ఆయన చేసిన ప్రయత్నాలను వివరించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డి. సాయిరాము కోఆర్డినేటర్ పి. వెంకటరమణ గారు, సైన్స్ విభాగాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పట్నాయక్ గారు, ఫిజికల్ డైరెక్టర్ పి. మధు గారు, డాక్టర్ వై. వెంకటలక్ష్మి గారు మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# 99 రోజుల ప్రణాళిక లో భాగంగా డ్రైనేజీలు శుభ్రం చేయుట

- **సర్పంచ్. ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు.**



**దుబ్బపల్లి. మన ప్రజావాణి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో 99 రోజుల లో భాగంగా మన గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం మరియు డ్రైనేజీలు శుభ్రం చేయడం బ్లీచింగ్ పౌడర్ చల్లడం ఇలా గ్రామశుభ్రత మన శుభ్రత అని ప్రతివార్డు లో డ్రైనేజీలు శుభ్రం చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావుల అన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

- **పరీక్షలు రాసి వస్తున్న 130 మంది విద్యార్థులకు**
- **గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ టీచర్**





**జమ్మికుంట మార్చి 23( ప్రజావాణి)** సోమవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల కు హుజరాబాద్ కు చెంది న గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ టీచర్ పరీక్షలు రాసి వస్తున్న 130 మంది విద్యార్థులకు మధ్యాహ్నం 12.30 నిమిషముల తర్వాత ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మజ్జిగ ప్యాకెట్లను అందించారుఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహ కులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ఎండ వేడిమి నుండి తక్షణమే ఉపశమనం పొందుటకు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న మజ్జిగను వేసవి కాలమునందు పనిచేస్తు న్నటువంటి ఉపాధి హామీ కూలీలకు, 10వ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు 2017 సంవత్సరము నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్,ఉపాధ్యాయులు ఎం. ఐలయ్య,డి. పరమేశ్వర్, విశ్వతేజ సోషల్ మీడియా కన్వీనర్ హుజురాబాద్ నియోజకవర్గం తులసి లక్షణామూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్లలో కోర్టుకు బాంబు బెదిరింపులు.

- **అప్రమత్తమైన పోలీసులు, ఫేక్‌గా తేలిన మెసేజ్.**



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా కోర్టుకు ఇమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశాలు రావడంతో కోర్టు వర్గాలు అప్రమత్తమై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. సమాచారం అందుకున్న వెంటనే సిరిసిల్ల టౌన్ పోలీసులు అత్యంత అప్రమత్తంగా స్పందించి, కోర్టు భవనాల్లో ఉన్న న్యాయమూర్తులు, సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను సురక్షితంగా బయటకు తరలించారు.పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగి కోర్టు ప్రాంగణాన్ని అణువణువునా తనిఖీ చేశాయి. ఈ విస్తృత తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో, వచ్చిన బెదిరింపు సందేశాలు పూర్తిగా ఫేక్‌గా పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనపై కోర్ట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బెదిరింపు మెసేజ్‌ల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.ఫేక్ బెదిరింపులతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారికి కఠిన శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# ఘనంగా భగత్ సింగ్ 95 వ వర్ధంతి వేడుకలు

- **భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు**
- **భగత్ సింగ్ ఆశయాలతో సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకించండి**
- **సిపిఎం పట్టణ కార్యదర్శి దండిసతీష్**



**జమ్మికుంట మార్చి 23 (ప్రజావాణి):** జమ్మికుంట మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజ్గుర్, సుగ్దేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిసతీష్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలు మరువలేనివని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 1931 మార్చి 23న ఉరిశిక్షను ఎదుర్కొన్న ఆయన ధైర్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాలతో యువతలో స్ఫూర్తి నింపిన మొట్టమొదటి వ్యక్తి భగత్ సింగ్ రాజకీయ ఆర్థిక అసమానతలు ఉండకూడదని మొట్టమొదట మాట్లాడిన వ్యక్తి భగత్ సింగ్ గాని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కమిటీ సభ్యులు జక్కుల రమేష్ వడ్డూరి కిషోర్ , కన్నం సదానందం, రాజకుమారి ఇల్లందుల సమ్మయ్య, నాయకులు ఎస్, మధునయ్య, పోచయ్య, మారపల్లి కిరణ్. పుట్టపాక రాజేందర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బీసీలకు బడ్జెట్ మొండిచేయి

- **వనపర్తి జిల్లాలో టీఆర్‌పీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ. బడ్జెట్‌లో బీసీలకు జరిగిన అన్యాయంపై వనపర్తి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీ ఆర్ పి ) భారీ నిరసన చేపట్టింది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఏటా రూ. 20,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం రూ. 12,000 కోట్లే కేటాయించడం బీసీలను వంచించడమేనని పార్టీ జిల్లా అధ్యక్షుడు దండే విజయ్ యాదవ్ విమర్శించారు. 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 6 శాతం నిధులే ఇవ్వడం సామాజిక న్యాయానికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామని జిల్లా అధ్యక్షులు దండే విజయ్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండే విజయ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి స్వామి, జిల్లా నాయకులు బాలరాజ్ సాగర్, చిర్ల కృష్ణసాగర్, సత్యం సాగర్, నాయకులు శివ, తాడిపర్తి అరుణ్ కుమార్, తాడిపర్తి దేవేందర్, తాడిపర్తి ఏడి మాలిక్, ఏదుల భాను, అప్పరాల విష్ణుసాగర్, అప్పరాల మహేష్, గోపాల్ పెట్ మండల అధ్యక్షులు దండు రాములు, తదితరులు హెచ్చరించారు.

# పలాస కు సంబంధించి గ్యాస్ సరఫరా లోసర్కారు చెప్పే మాటలు ఆచరణకు పొంతన లేదు ..

- **గందరగోళం లో గ్యాస్ ఏజెన్సీలు**
- **రోజుకు ఏడు వందలు వరకు గ్యాస్ సిలిండర్ లు రావల్సి ఉంది..**
- **నాలుగు వందలు వరకు సిలిండర్ లు వస్తున్నాయి.**
- **వినియాగదారుల దృష్టిలో తప్పుగా తమను చూపిస్తున్నారు**
- **లోకల్ గా కొందరు గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారూ**
- **ఓ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అవేదన**





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** అమెరికా ఇజ్రాయిల్ కలసి ఇరాన్ పై యుద్ధము వలన గ్యాస్ మంటలు ఇక్కడ సామాన్య మధ్యతరగతి వర్గాలకు భారీగా ఎత్తున గందర గోళం చేస్తున్నారని బాధితులకు అవేదన వ్యక్తము చేస్తున్నారు.నిజానికి ప్రభుత్వం గ్యాస్ సరఫరా లో ఇబ్బంది లేదని అందరికీ అందే గ్యాస్ అందుతుందని సర్కారు ప్రకటనలు చేసే గ్యాస్ సరఫరా కు పొంతన లేదు అంటున్న సర్కారు ప్రకటనలు ఉన్నాయి. అంటున్న ఇక్కడ గ్యాస్ ఏజెన్సీలు నిర్వాహకులు .పలాసలో వినియగదారులకు అవసరమైన గ్యాస్ సరఫరా చేయకుండా తక్కువగా గ్యాస్ దిమ్మలు రావడం వల్ల గ్యాస్ వినియోగ దారులకు న్యాయము చేయడము లేదని ఇక్కడ ఓ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. ఎక్కడ అవినీతి జరిగేందుకు ఆస్కారం లేదని స్పష్టము చేశారు ఆ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు..తాము ఎక్కడ అవినీతి జరిగేందుకు ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు. గ్యాస్ వినియోగదారులు తమపై తప్పుడుగా చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తనిఖీలు చేస్తున్నారు ఇక్కడ ఎలాంటి అవినీతి లేకుండా గ్యాస్ సిలిండర్ సరఫరా జరుగుతుందని ఆయన స్పష్టము చేశారు..వాస్తవాలు గ్యాస్ వినియోగదారులు అర్థము చేసుకోవాలని ఆయన చెప్పారు.

# భగత్ సింగ్ కి భారత రత్న ప్రకటించాలి

- **భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి.**
- **ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్**



**మేడిపల్లి మార్చి 23( మన ప్రజావాణి)** భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ అన్నారు.సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో కార్యాలయంలో వారి చిత్రపటాలకు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట యోధుల ఉద్యమాలకు ఆకర్షితులై చదువుకునే రోజుల నుండే స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్నారని తెలిపారు.ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని యువకుల్ని పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు.వారి స్వార్థం కోసం కాకుండా ఈ దేశం కోసం అతి చిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరులు అని కొనిఆడారు. ఆనాడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం మతం మధ్య చిచ్చు పెట్టి పబ్బం కడుపుకోవాలని చూస్తే భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ లు మతాలకతీతంగా భారతీయులందరినీ ఏకం చేసి పోరాటాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు.ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు.భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు,సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్బోబెట్టి ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదు.ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది.వారి స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి,యువత పోరాడాలని,నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్,శ్రీహరి,సాయి ఈశ్వర్,అభిషేక్, సిద్దు, వంశీ,మహేష్, గణేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అత్యాచార నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష..

● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చి23:**2016 సంవత్సరం లో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కారాగార శిక్ష,12000 రూపాయల విధిస్తూ తీర్పునిచ్చిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.పరిగి మండలం,ఒక గ్రామానికి చెందిన సుక్కాని అంజయ్య(37)అనే వ్యక్తిపై 2016లో అత్యాచారం మరియు బెదిరింపులకు(ఐపీసీ సెక్షన్లు 376,506)సంబంధించి కేసు(సిఆర్ నంబర్ 268/2016) నమోదైంది.ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో కొనసాగింది. పోలీసులు సమర్పించిన పక్కా సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి చౌదరి చంద్ర కిషోర్,నిందితుడు అంజయ్య దోషిగా నిర్ధారిస్తూ 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో విశేష కృషి చేసిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.నాటి దర్యాప్తు అధికారులు వై.నాగేష్(అప్పటి పరిగి ఎస్ ఐ)పి. ప్రసాద్(అప్పటి పరిగి సిఐ)ప్రస్తుత పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.హెచ్.ఓ మోహన్ కృష్ణలనుల అలాగే కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అడిషనల్ పి.పి.మెరాజ్ ఫిర్దౌస్, సి.డి.ఓ జగన్ మోహన్ రెడ్డి,మరియు కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్.నిరంజన్ గౌడ్ ల పనితీరును ఎస్పీ ప్రశంసించారు.మహిళల భద్రత విషయంలో జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని,నేరస్థులు చట్టం నుండి తప్పించుకోలేరని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి అండగా బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు

● 12వ వార్డ్ రాజనగరం



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా::**అచ్చుతాపురం బాలమ్మ కుటుంబానికి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది వనపర్తి మున్సిపాలిటీ 12 వ వార్డ్ లో అనారోగ్యంతో మరణించిన అచ్యుతాపురం బాలమ్మ కుటుంబానికి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందచేసి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన రాజనగరం 12వ వార్డు, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమంలో స్థానిక బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# శ్రీసీతారాముల కళ్యాణం కు ఆహ్వానం



**రాయికల్:మార్చి23 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఈనెల 27 రోజున జరగబోయే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్ లను ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో జరిగే శ్రీసీతారాముల కళ్యాణంలో మండల ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జుల మోహన్ రెడ్డి,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అనుపురం సత్యం గౌడ్,బీజేపీ గ్రామ అధ్యక్షులు బోయిని నరేందర్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాలవేసి నిరసన వ్యక్తం
- మార్చి 25న అసెంబ్లీ ముట్టడి.. "నగారా భేరి" మోగించనున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 23:**తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గిరిజనుల పాలిట శాపంగా మారిందని, ఇది పూర్తిగా "ప్రజా వ్యతిరేక బడ్జెట్" అని లంబాడి హక్కుల పోరాట సమితి నిప్పులు చెరిగింది. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రకటించిన 'ఎస్సీ, ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్' అటకెక్కిందని, గిరిజనులను నిండా ముంచడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందని రాష్ట్ర కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంకెలేమో వేల కోట్లు.. ఖర్చు చేసేది మాత్రం శూన్యం! గిరిజనులను దగా చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నీ ఆరు నెలల్లోపు అమలు చేస్తామని చెప్పి మూడో ఏడాది బడ్జెట్లో కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా 40 లక్షల మంది గిరిజనులను దగా చేసిందని రాథోడ్ రమేష్ బాన్సువాడ డివిజన్ ఇంచార్జ్ లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ ఎస్ పిఎస్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆకాష్ నాయక్ , జైపాల్ నాయక్ , పవన్ నాయక్ , రాందాస్ , రాజు నాయక్ , శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా డిసీసీ ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి లక్ష్మణ్

● ఘనంగా సన్మానించిన మందమర్రి యూత్ కాంగ్రెస్

● మందమర్రి మండల యువజన వైస్ ప్రెసిడెంట్ మాయా తిరుపతి ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 23:**మంచిర్యాల జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పుల్లూరి లక్ష్మణ్ ని ఘనంగా సన్మానించిన మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు.మందమర్రి మండల యువజన వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘన సన్మానం నిర్వహించారు.పుల్లూరి లక్ష్మణ్ ని మందమర్రి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్నూరు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నిరటి వెంకటేష్, మందమర్రి మండలం సెక్రెటరీ సయ్యద్ సహజ్, మూడరపు శేఖర్, చిప్పకుర్తి శశిధర్,ధనక్, సూరజ్,రాజేష్, గజ్జల నరేష్ ,రామసాని సురేందర్,చలుమల మహేష్,పెద్ద అక్షయ్, జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసపల్లిలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసనకార్యక్రమం

- ఐక్య పోరాట సమితి పిలుపుతో గ్రామస్తుల ఆందోళన బీసీ జేఏసీ మద్దతు
- డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల హుజురాబాద్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల దాదాపు 20 గ్రామాలు తీవ్ర వాతావరణ కాలుష్యానికి గురయ్యే ప్రమాదం



**జమ్మికుంట మార్చి 23 (ప్రజావాణి):**వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలంటూ సిరిసపల్లి గ్రామంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఐక్య పోరాట సమితి ఆధ్వర్యంలో సిరిసపల్లి సర్పంచ్ పోల్సాని రామారావు నేతృత్వంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిఈ నిరసనకు హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలనిడిమాండ్.చేశారుడంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల హుజురాబాద్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల దాదాపు 20 గ్రామాలు తీవ్ర వాతావరణ కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారుఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రాజెక్టును నిలిపివేయాలని కోరారుప్రజా ప్రతినిధులు అఖిలపక్ష నేతలు ముఖ్యంగా స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఐక్య పోరాట సమితి చేపట్టే ప్రతి కార్యక్రమానికి బీసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, గుడిపాటి జయపాల్ రెడ్డి, హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, తడిక మల్ల శేఖర్, ఆడెపు సురేందర్, కళ్లెపు రాఘవరావు, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, జనగాం రాజు, బీసీ జేఏసీ నాయకులు ఇప్పకాయల సాగర్, చిలుకమారి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, బెల్లి రాజయ్య, ఆకుల సదానందం, మార్త రవి, మాడుగుల ఓదెలు, మంచికట్ల విజయ్, జూపాక నర్సింహచారి, గోస్కుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.
సిరిసపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుత్తేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 24 కేజీల గంజాయి స్వాధీనం



**రంపచోడవరం ప్రజావాణి ప్రతినిధి మార్చి 23:** ముందస్తు సమాచారం మేరకు గుత్తేడు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను ఆపి పరిశీలించగా, వారు అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి మొత్తం 24 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అదనంగా, గంజాయి రవాణాకు ఉపయోగించిన రెండు బైకులు, రెండు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు అనే అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టుతున్నారు.

# వీరులకు ఘన నివాళులు

● భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 23:**మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల 95 వ వర్ధంతి నీ పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దిన్నర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50,000 కు పైగా నోట్ పుస్తకాల పంపిణీ, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండు టెండల బాటసారుల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5 లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచు కున్నారని అన్నారు. అక్బర్, అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25 కు పైగా అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని,విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతులు, అక్రమాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మద్రి మహేష్,బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# జిల్లాస్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్ విజేత ఉమ్మడి పెబ్బేరు మండలం టీం



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్ గా ఉమ్మడి పెబ్బేరు మండల రైడర్స్ టీం0నిలిచింది. టోర్నమెంట్లో మొదటి నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫైనల్లో వీపనగండ్ల టీం పై అద్భుత విజయాన్ని చేజిక్కించుకుని తొలి టోర్నమెంట్ లో తొలి ఛాంపియన్ గా నిలిచింది. ఛాంపియన్ గా నిలిచిన ఉమ్మడి పెబ్బేరు రైడర్స్ టీంకి వనపర్తి జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు మరియు వివిధ మండలాల మండల విద్యాధికారులు విన్నర్ ట్రోఫీని అందించారు. టోర్నమెంట్లో రన్నరప్ గా నిలిచిన వీపనగండ్ల టీంకి రన్నరప్ ట్రోఫీని అందించారు. ఇట్టి కార్యక్రమం సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు అనునిత్యం నాలుగు గోడల మధ్య దేశాభివృద్ధికి పునాదులు వేస్తుంటారని అలాంటివారు ఈ సెలవు రోజుల్లో జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మానసికంగా ఫిట్ గా ఉండడంతో పాటు శారీరకంగా కూడా ఫిట్ గా ఉంటే విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించగలుగుతారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని టోర్నీలు నిర్వహించుకుందామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా సెక్టోరల్ అధికారులు మహానంది , ప్రతాప్ రెడ్డి, శేఖర్ వివిధ మండలాల మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్దమొత్తంలో హాజరయ్యారు.

# గృహ డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధం

● వనపర్తి లోని పలు హోటల్లో సోదాలు 19 సిలిండర్లు స్వాధీనం





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, హెచ్చరించారు.సోమవారం వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తమ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో గృహ వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు.తనిఖీలలో భాగంగా మొత్తం 19 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారి హెచ్చరించారు.హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

## అక్రమ పట్టాలు రద్దుచేసి మోకా మీద ఉన్న వారికి పట్టాలు ఇవ్వకపోతే కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేపడతాం

- మంథని డివిజన్ దళిత నాయకుడు.. ఊట్ల శ్రీను.



**పోతారం. మన ప్రజావాణి.** ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన నిరుపేద రైతులు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ గారిని ఈరోజున ప్రజావాణిలో కలవడం జరిగింది గత 80 సంవత్సరాలు నుండి అనగా మా తాత తండ్రుల నుండి పోతారంలో ఉన్న 59 సర్వే నెంబర్లు లో గల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాం ఇప్పటివరకు మాకు పట్టాలి వకపోవడానికి కారణాలు తెలపాలని అలాగే ఎనిమిది సంవత్సరాల క్రితం కొంతమంది 59 సర్వే నెంబర్లు అక్రమ పట్టాలు చేసుకుని ప్రభుత్వాన్ని బ్యాంకులను మోసం చేస్తూ ప్రభుత్వ పలాలను తీసుకుంటున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం సాగు చేసుకుంటున్నా వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని మంథని డివిజన్ దళిత నాయకుడు ఉట్ల శ్రీను అన్నారు ఈ కార్యక్రమంలో చిలుకల చేరాలు సంతు రాజయ్య దేవలత నీల కొమురయ్య ఓదెలు దేవమలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్‌కు సర్పంచ్ విజ్ఞప్తి

- చెన్నారావుపేట అభివృద్ధికి సహకరించండి.
- గ్రామ సమస్యలపై సుదీర్ఘ చర్చ.. సానుకూల స్పందన.



**చెన్నారావుపేట మార్చి 23 (ప్రజావాణి):**చెన్నారావుపేట మేజర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కంది శ్వేత రెడ్డి, మరియు కంది కృష్ణ చైతన్య రెడ్డి కోరారు. సోమవారం ఆమె నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్లను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధిపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధానంగా ఉన్న మౌలిక వసతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు.గ్రామ సమస్యల పట్ల ఎమ్మెల్యే, ఎంపీలు సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, చెన్నారావుపేట అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సి పి ఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి






**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,పరిగి,మార్చి23:**పరిగి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నాయకులు ఆర్.వెంకట్రామాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ.ఈ సందర్భంగా ఆయన త్యాగం, ధైర్యం మనకు స్ఫూర్తి.సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన ఆయన ఆశయాలను కొనసాగిద్దాం'ఇంక్విలాబ్ జిందాబాద్'నినాదంతో సమానత్వ సమాజం కోసం కృషి చేద్దాం.

## ఉత్తమ మహిళా అవార్డు అందుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



**ప్రజావాణి మార్చి :23 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఈరోజు హైదరాబాద్ రవీంద్రభారతి లోని ఏర్పాటు చేసిన శివంగి ఉమెన్స్ పవర్ ఉత్తమ అవార్డును అందుకున్న తాజా మాజీ మున్సిపల్ చెర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఉత్తమ ఆత్మీయ పురస్కారాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు.

## వివిధ గనుల సంక్షేమ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

- డీజీఎం (పర్సనల్) అశోక్ ఆధ్వర్యంలో




**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 23:**మందమర్రి ఏరియాలోని వివిధ గనుల, విభాగాలలోని సంక్షేమ అధికారులతో డిజిఎమ్ (పర్సనల్) అశోక్ అధ్యక్షతన సోమవారం రోజున ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఏరియాలోని సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు, పర్సనల్ ఆఫీసర్ అసిస్టెంట్లు, డీలింగ్ క్లర్కులతో జరిగిన ఈ సమావేశంలో 2022 నుండి 2025 వరకు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న (Chronic Absentees) ఉద్యోగుల పరిస్థితిని క్షుణ్ణంగా చర్చించారు.2022 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా కేసుల ప్రస్తుత స్థితిని డీజీఎం పర్సనల్ అశోక్ సమీక్షించారు.విధులకు వరుసగా గైర్హాజరవుతున్న ఉద్యోగులపై తీసుకుంటున్న చర్యలలో ఎటు వంటి జాప్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.దీర్ఘకాలికంగా విధులకు దూరంగా ఉంటు న్న ఉద్యోగులకు వెల్ఫేర్ ఆఫీసర్ల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించాలని, వారి సమస్యలను విశ్లేషించి విధుల్లో చేరేలా ప్రోత్సహించాలని డిజిఎమ్ సూచించారు. క్రమశిక్షణా చర్యలకు (Disciplinary Action) సంబంధించిన పూర్తి సమాచారాన్ని ణాూమీా పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేయాలని డీలింగ్ క్లర్కులను మరియు అసిస్టెంట్లను ఆదేశించారు. డిజిటల్ రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని హెచ్చరించారు.దీర్ఘకాలిక గైర్హాజరీ వల్ల ఉత్పత్తి, ఉత్పాదకత దెబ్బతినకుండా, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి తుది నివేదికలు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ, సంస్థ నియమ నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వంశీ,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, అన్ని గనుల సంక్షేమాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టు వ్యవస్థకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాలో తీర్మానంన్చేసిన తొలి మత్స్య పారిశ్రామిక సంఘం పందిళ్ళపల్లి

- సంతోషం వ్యక్తం చేస్తున్న తెలంగాణ మత్స్యకారులు
- సామాజిక హక్కుల కార్యకర్తలు సబ్బండ వర్గాల ప్రజలు
- 35 సంవత్సరాల నుండి "దళారి వ్యవస్థకు చెక్ పెట్టిన" మన ప్రజావాణి తెలుగు దినపత్రిక
- తెలంగాణలో తొలి పందిళ్ళపల్లి సంఘంగా గుర్తింపు
- ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ప్రత్యేక కథనం







ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం వరకు దాదాపు పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులు తెలంగాణ రాష్ట్రంలో చేపల చెరువులు కుంటలు రిజర్వాయర్లు గుప్పెట్లో పెట్టుకొని మత్స్య సహకార సంఘం సభ్యులు మధ్య విభేదాలు రాజేసి వ్యాపార సమాజాన్ని విస్తరించుకొని కోట్ల రూపాయలు సంపాదించారు. అసలు మత్స్యకారులకు కూర చేపలు మందు విందు తాత్కాలికంగా ఇచ్చి కోట్ల రూపాయలు వెనకేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ జరుగుతున్నప్పటికీ రాజకీయ నాయకులు పెట్టుబడుదారులు బినామీలు బ్రోకర్లు ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ వరకు సంఘాలను గుప్పెట్లో పెట్టుకొని మత్స్యకారుల హక్కుల హక్కులను భంగం కలిగిస్తూ కోట్లు వెనకేసుకున్నారు. ఈ విషయ పై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర కథనాలు అందించిన సంగతి తెలిసిందే ఈ నేపథ్యంలో పందిళ్ళపల్లి సొసైటీ పాలకవర్గం సభ్యులు దళారీ వ్యవస్థకు వ్యతిరేకంగా మన ప్రజావాణి తెలుగు దినపత్రిక అందించిన సంచలన కథనాలు కు స్పందనంగా తీర్మానం చేసి ఆమోదించి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ కుమార్ కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ ఏడి మాట్లాడుతూ ఇచ్చిన తీర్మానం ప్రకారం క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్కు నివేదిక అందజేసి పందిళ్ళపల్లి పెద్ద చెరువు కుమ్మరి కుంట మాదిగకుంట ఊరకుంటలలో ఉచిత చేపలను పంపిణీ చేసి మత్స్యకారుల జీవనోపాధికి కృషి చేస్తామని శివ ప్రసాద్ తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- 167 అర్జీల రాక



**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి :**సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.రెవెన్యూ శాఖకు 62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు -- 19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు.

**అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై తక్షణ చర్యలు**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీపుల్ హాస్పిటల్‌లో సీఎంఆర్ బిల్లులు పొందేందుకు సిబ్బంది బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. హాస్పిటల్‌కు వచ్చే అమాయకుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం.ఉచితంగా ఇవ్వాల్సిన సీఎంఆర్ బిల్లులపై అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బంది, యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని, ఇకపై ఎవ్వరూ ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని బాధితులు కోరుతున్నారు.సంబంధిత అధికారులకు ప్రజావాణి లో పిర్యాదు చెయ్యడం జరిగింది.

**పంగ బాలమణి, బోనాల, సిరిసిల్ల.**

**సర్వే నం. 260లో బోరు మోటర్ దించేందుకు అనుమతి ఇవ్వండి**



ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన జంగా రమేష్ రెడ్డి. నా స్వంత భూమి సర్వే నెంబర్ 260లో నేను చట్టబద్ధంగా బోరు వేయించుకున్నాను. ప్రస్తుతం వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నా పొలానికి నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బోరు నుంచి నీరు పొందేందుకు మోటర్ దించడం అత్యవసరమైంది.అయితే, సంబంధిత అనుమతులు లేకపోవడం వల్ల మోటర్ దించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. ఈ ఆలస్యం కారణంగా నాకు తీవ్ర ఆర్థిక నష్టం కలగడమే కాకుండా పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది.కాబట్టి, నా పరిస్థితిని గమనించి సర్వే నెంబర్ 260లో బోరు మోటర్ దించేందుకు తక్షణమే అనుమతి మంజూరు చేయాలని వినయపూర్వకంగా కోరుతున్నాను. ఆలస్యం జరిగితే కలిగే నష్టానికి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని తెలియజేస్తున్నాను.

**జంగా రమేష్ రెడ్డి చిప్పలపల్లి గ్రామం,ముస్తాబాద్**

## సినిమా రంగంలో రాణించే యువతకు నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది

- డైరెక్టర్ వేణు ఊడుగుల.
- గ్రామస్థుల ఆధ్వర్యంలో వేణు ఊడుగులకు ఘన సన్మానం.
- ఉప్పరపల్లిని లంబాడిపల్లె తరహాలో తీర్చిదిద్దుతా..
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దర్ అవార్డు అందుకోవడం గర్వకారణం పులి దేవేందర్ ముదిరాజ్.





**చెన్నారావుపేట మార్చి 23(ప్రజావాణి) :**సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, దర్శకుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణిస్తున్న వేణు ఊడుగులను ఆయన సొంత గ్రామమైన ఉప్పరపల్లి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఇటీవల వేణు ఊడుగుల నిర్మించిన 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం ఘనవిజయం సాధించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సినిమాగా గద్దర్ అవార్డును కైవసం చేసుకుంది. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న వేణును అభినందిస్తూ.. పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు జూబ్లీహిల్స్‌లోని ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమ సమన్వయకర్త పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుండి సినీ పరిశ్రమకు వెళ్లి, కష్టపడి ఈ స్థాయికి ఎదిగిన వేణు ఊడుగుల నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. గ్రామంలోని యువకులను సినీ రంగంలో ప్రోత్సహించేందుకు ఆయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత సర్పంచ్ చిలపాక మొగిలి మాట్లాడుతూ.. తన తండ్రి కొమ్మాలు ఆశయాలకు అనుగుణంగా వేణు గ్రామానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 1న గ్రామంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు వేణును ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు.సన్మాన గ్రహీత, డైరెక్టర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలలో గ్రామస్తుల ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. సినీ రంగంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. త్వరలోనే మన గ్రామ ప్రజలతో ఒక సినిమా తీస్తాను. లంబాడిపల్లె గ్రామమే నాకు స్ఫూర్తి అని ఆ తరహాలోనే ఉప్పరపల్లికి మంచి పేరు తీసుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీలపాక మొగిలి, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ టీచర్ పులి దేవేందర్, ఉడుగుల శ్రీనివాస్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎండి భాష మీయా, కుక్కల కుమార్, చించెట్టి క్రాంతి, అందే శంకర్, మెరుగు కుమారస్వామి, ఉడుగుల రిషిత, అనుమండ్ల మధు, బొబ్బల సృజన్, ఎండి గుండ్ల పెల్లి శ్రీనివాస్, పల్లకొండ రవి, పల్ల కొండ ఎల్లస్వామి, శ్రీనివాస్, దామర కొండ రాజు, మధు, లక్ష్మణ్ కోన్ రెడ్డి, వర్షిత్ రాజ్, కుమార్, పులి రంజిత్, రాజు, ఉడుతల రాజు, మంద సందీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా సోమవారం ప్రజావాణి లో 96 దరఖాస్తులు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**ప్రజావాణి మార్చి :23 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ సమస్యలపై వచ్చిన ఆయా శాఖలకు సంబంధించిన 96 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో ాజూదీ మధుమోహన్, సీఈఓ చందర్, =ణూ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీలోని ఇంటిదొంగలను పట్టేదెవరు...?

- అక్రమ ఇంటి నంబర్లకు సొమ్ముకారుస్తున్న పంచాయతీ రాజ్ శాఖ అధికారులు....
- శాఖ పరంగా లోపాలను దాచుకుంటూ మరో శాఖ పై తీవ్ర ఆరోపణల వెనక గల నెపం..?
- పంచాయతీ రాజ్ శాఖ కంప్యూటర్ ఆపరేటర్ల హస్తం పై ఎవ్వరు నోరు మేధపడం లేదేంటి...?
- ఇంటి దొంగలను వెనకేసుకుంటూ వస్తున్న అసలు దొంగలు ఎవరు....

**ప్రజావాణి వరంగల్ బ్యూరో:** ఈ పంచాయతీలో ఇంటిదొంగలను పట్టుకునే నాధుడే లేరా.? అక్రమంగా ఇస్తున్న ఇంటి నెంబర్లకు సొమ్ము కారుస్తూ పంచాయతీరాజ్ శాఖలో కొంతమంది పనులు చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ సంపాదనకు అలవాటు పడ్డట్టు బహిరంగంగానే చర్చ జరుగుతున్న ఉన్నత అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం మాట అటు ఉంచితే అసలు శాఖా పరవం వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేకపాయే. హనుమకొండ జిల్లాలో గత కొంతకాలంగా నిత్యం పలు పత్రికల్లో నానుతున్న సమస్యల్లో అక్రమ ఇంటి నెంబర్ల సమస్య ఒకటి. అక్రమంగా ఇంటి నెంబర్లు ఎలా వస్తాయి,ఎవరిస్తారు అనే విషయాన్ని నిర్ధారించలేకపోతున్న జిల్లా యంత్రాంగం. ఇప్పటికే పలుమార్లు ఇట్టి సమస్య వెలువడిన నామమాత్రపు తనిఖీలతో సర్ది చెబుతూ రిజిస్ట్రేషన్ శాఖలోనే ఇలా జరుగుతున్నాయని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం పరిసరాల్లో వీటికి బీజం పడుతుంది అంటూ శాఖ పరంగా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని కొంతమంది పంచాయతీరాజ్ శాఖలో పనిచేసే కిందిస్థాయి సిబ్బంది ఆరోపణలు. హనుమకొండ జిల్లాలో భీమదేవరపల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద అక్రమ ఇంటి నంబర్లు ఇస్తున్నారు,అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు అని వాదిస్తున్న పంచాయతీ శాఖ అధికారులకు అసలు విషయం తెలియదా...! అసలు ఈ పంచాయతీలో ఇంటి నెంబర్ ఇవ్వడానికి రిజిస్ట్రేషన్ శాఖలో పని చేసే వారికి సంబంధం ఏమిటి..? ఈ పంచాయతీలో అక్రమ ఇంటి నెంబర్లు ఇవ్వడంతో రిజిస్ట్రేషన్లు అవ్వడం నిజమైనప్పటికీ అసలు ఇంటి నెంబర్ ఇచ్చే ఇంటి దొంగను వదిలేసి రిజిస్ట్రేషన్ శాఖపై ఆరోపణలు చేస్తున్న పలువురు అధికారులు. ఇదే విషయంపై ధర్మసాగర్ మండలంలో ప్రజల నాడిని తెలుసుకోగా ధర్మసాగర్ మండలంలో ఒక పేరు మోసిన అన్నయ్య నే నేరుగా ఇంటి నెంబర్లు ఇప్పిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కుడా అనుమతులకు షరతులు అడ్డు రావడంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్న అమాయకులను ఆసరాగా చేసుకొని ఎలుకతుర్తి,ధర్మసాగర్ మండలాల్లో పనిచేస్తున్న పంచాయతీరాజ్ శాఖ కంప్యూటర్ ఆపరేటర్లు కూడా ఇందులో భాగమే నట. పంచాయతీ కార్యదర్శులు, పై అధికారులు అక్రమ అర్జనకు అలవాటు పడ్డ ముసుగు వీరులు కలిసే ఇంటి నెంబర్లు ఇవ్వడం జరుగుతుందని ఇంకొందరి మాట.

**- ఉదాహరణకు కొన్ని సమస్యలు**

1) భీమదేవరపల్లి మండలంలో రత్నగిరి గ్రామానికి చెందిన రమేష్ అన్న వ్యక్తి ఇంటి నెంబర్ కావాలి అని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద తిరగగా ఇక్కడ కాదు కుడాలో అప్లై చేసుకోవాలని చెప్పిన నాలుగు రోజుల గడువులోపే ఈ పంచాయతీ సిటిజన్ సర్వీస్ లో నూతన నంబర్ అతనిపై రావడం జరిగింది. ఎలా వచ్చింది అని నిర్ధారించాల్సిన అధికారులు వదిలేశారు...

2) భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో మయోజల శ్రీలత పేరుతో మరో ఆన్లైన్ అసెస్మెంట్ నెంబర్ రికార్డు అయింది. కానీ వీరు ముల్కనూరు వాస్తవ్యులు కాదు అంతేకాకుండా వీరి ఐడెంటిటీ ప్రూఫ్ నిర్ధారించకుండా మాస్కు వేయడం జరిగింది.దీనిని ఒక ప్రభుత్వ ఉద్యోగే దగ్గరుండి చేపించినట్టు గుసగుస.

3) ధర్మసాగర్ మండలం గ్రామంలో 2-79/37/1 అనే నంబర్ తో ఈనెల ఆరో తేదీన తోకల రాజేందర్ రెడ్డి పై నూతన రికార్డు నమోదపరచడం జరిగింది..

4) ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో మరాల వేణుగోపాల్ రెడ్డి పేరుతో 15-62 ఇంటి నెంబర్ 2318 నూతన అసెస్మెంట్ నెంబర్ ఆన్లైన్లో నమోదు చేశారు...

ఇలా ఈ పంచాయతీ పోర్టల్ లో నూతన అసెస్మెంట్ నెంబర్స్, ఇంటి నంబర్లు నమోదు కావడంలో పంచాయతీరాజ్ శాఖ అధికారుల హస్తం ఉందా లేదా నిర్ధారించడం వదిలేసి రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం పై ఆరోపణలు చేస్తున్న పలువురు రాజకీయ లబ్ధిదారులు మరియు అధికారులు. ధర్మసాగర్ మండల పంచాయతీ కార్యాలయంలో మాటేసిన ఓ కార్యాలయ సిబ్బంది మండలానికి చెందిన ఒక నాయకుడు మరియు ఒక ప్రైవేటు వ్యక్తి కలిసి ఇప్పటికే పలు నెంబర్లు ఇచ్చినట్టు నిర్ధారణకు వచ్చారని మండల ప్రజలు బాహాటంగా చర్చ జరుగుతున్న నెపంలో ఇదే సమస్య అంతట ఎందుకు ఉండదు అని ఉన్నత అధికారులు ఎందుకు పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాలపై దృష్టి సారించలేకపోతున్నారో వేచి చూడాలి మరి. ఈ సమస్య కేవలం భీమదేవరపల్లి మండల రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దనే జరుగుతుంది అంటే మాత్రం సరికాదు. జిల్లా కార్యాలయం వద్ద మున్సిపల్ కార్యాలయంలో ఒక్కో నెంబర్ కి ఒక్కో రేటు చొప్పున 40 వేల నుంచి 1, 60,000 వరకు వెచ్చించుకుంటున్న సామాన్యులు. అంతేకాకుండా ఐనవోలు కార్యాలయం వద్ద, హుజురాబాద్ కార్యాలయం వద్ద, నర్సంపేట కార్యాలయం వద్ద కూడా ఇదే తంతు. కానీ దొరికినవాడే దొంగ, దొరకని వారు అందరూ దొరలే అన్నట్టు ఇది. ఈ పంచాయతీ పోర్టల్ లో అధికారులు, కార్యదర్శులు కొంతమంది పంచాయితీ కార్యాలయ సిబ్బందితో కలిసి ఈ పంచాయతీ మాఫియా చరిత్ర సృష్టిస్తుంది. ఈ మాఫియా కు పంచాయతీరాజ్ శాఖలోనే ప్రత్యక్షంగా కొంతమంది చేతులు తడుపుతూ అక్రమ అర్జనకు అలవాటు పడి లాగిన్ పాస్వర్డ్ లు మాఫియా చేతిలో పెట్టేస్తున్నారట. ఇప్పటికైనా అసలు సమస్యను గుర్తించి ఈ పంచాయతీలోని ఇంటి దొంగలను దొరక పట్టి వారిపై తగిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటారో లేక సమస్యను మరో మారు మరో శాఖ పై రుద్దుతారో వేచి చూడాలి.

ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా మరాల వేణుగోపాల్ రెడ్డిపై 15-62 అని నూతన ఇంటి నెంబర్ ఇచ్చారా అని అడగగా వారు ఇంటిని నిర్మించుకుంటున్నారు, కుడాలో దరఖాస్తు చేసుకున్నారు ఇంకా అనుమతులు రాలేదు అంటూ తెలిపుతూ మేము చెప్పాము వారికి అలా తీసుకొచ్చుకుంటే తప్పు అవుతుంది అని ఇలా చాలామంది తెచ్చుకుంటున్నారు మేమేం చేయాలి అంటూ సమస్యను సర్దు మణిగించారు. వివరణ కోరిన ఐదు నిమిషాల్లోనే ఈ పంచాయతీ పోర్టల్ నుండి ఇంటి నెంబర్ను తొలగించడం జరిగింది.

ధర్మసాగర్ మండలం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలోనే పనిచేసే సిబ్బంది అక్రమ ఇంటి నెంబర్లకు సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి..

భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ ని అక్రమ ఇంటి నెంబర్లు,అక్రమ రిజిస్ట్రేషన్లు అనే విషయంపై వివరణ కోరగా ప్రజలు మా వద్దకు తీసుకొచ్చే ధ్రువీకరణ పత్రాలలో అసెస్మెంట్ నెంబర్, హౌస్ నెంబర్ హౌస్ టాక్స్, నో డ్యూ సర్టిఫికెట్, ధ్రువీకరణ పత్రం, అనేవి మాకు ఇస్తే అవి ఆన్లైన్లో ఉన్నాయా లేవా చూసుకొని చేయడం మా బాధ్యత. కార్యాలయ పరిధి దాటి జరిగిన వాటికి అవగాహన లోపంతో మా మీద నెట్టడం సరికాదు, ఆస్తిని కుటుంబీకులకు భాగాలుగా చేసే సమయంలో బై నెంబర్లు నూతన అసెస్మెంట్ నెంబర్ వస్తున్నాయి అంటే అది పోర్టల్ నుండే వస్తాయి కానీ మా కార్యాలయం నుంచి ఎటువంటివి మేము ఇవ్వము, మరియు ఒక రిజిస్ట్రేషన్ దస్తావేజుకు ఏమేమి జతసేసి ఆస్తి మార్పిడి చేశాము అవన్నీ కూడా ఆన్లైన్లో అందరూ చూసుకోవచ్చు తప్పు చేస్తే అడగాల్సిన బాధ్యత అందరిదీ అని తెలిపారు.

చివరగా ఇదే సమస్యను ప్రజావాణి మరో కోణంలో చూడగా గత కొన్ని సంవత్సరాల క్రితం ఇంటిపై బ్యాంకు రుణం పొందాలంటే ఇంటి నిర్మాణానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు మరియు జాగకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లింక్ డాక్యుమెంట్లు మరియు ప్రభుత్వానికి చెల్లించేటువంటి ఐటీ రిటర్న్,ఆదాయ ధ్రువీకరణ అంటూ ఇవన్నీ ఉంటేనే గృహాలపై రుణాలు పొందే రోజులు ఉండేవి. కానీ ఇప్పుడు పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన ప్రైవేటు బ్యాంకులో ఇప్పుడు రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజులపై రుణాలు ఇస్తామంటూ ఇంటింటా ఊరువాడ జల్లెడ పడుతూ ఆశావాహుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని లక్షకు ఐదు నుంచి పది శాతం వరకు వారి కమిషన్ తీసుకొని వారి మేలు కోసం పలు ప్రైవేటు బ్యాంక్ సెక్టార్లో పనిచేసే ఏజెంట్లు తప్పుడు మార్గంలో ఇలాంటి ఈ పంచాయతీ పోర్టల్ దొంగలతో చేతులు కలిపి నకిలీ పత్రాలను సృష్టిస్తూ కాసుల పంట పండించుకుంటున్నారు. ఇదంతా తెలియని సామాన్య ప్రజలు నేడు గడుస్తుంది కదా అవసరం తీరుతుంది కదా అనుకొని పీకల్లోతు సమస్యల్లో మునిగిపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నత యంత్రాంగం దీనిపై దృష్టి సారించి తగు నివారణ చర్యలు చేపట్టడం సరి.



| District | Hanumakonda | Mandal | Dharmasagar | Panchayat | Dharmasagar |
|---|---|---|---|---|---|

| House Tax Assessment Details | | | |
|---|---|---|---|
| Assessment No | 3283 | PTIN (Property Tax Identification Number) | 321341503283 |
| Owner | Thokala Rajendar Reddy | House No | 2-79/37/1 |
| Father/Husband Name | Laxma Reddy | Building Usage | Residential |
| Exemption | Not Exempted | Dt. of Asmt. | 06/03/2026 |
| Status | Current Demand not Paid | Court Case | No |
| Building Classification | Roof with AC Sheets/Zinc Sheets | | |

Current Demand Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2025 | 31/03/2026 | 380.00 | 30.00 | 38.00 | 38.00 | 95.00 | 581.00 |

Arrear Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| No Arrear Records Found | | | | | | | |

| Total HouseTax Amount to Pay | |
|---|---|
| Current Demand Total | 581.00 |
| Arrear Total | 0.00 |
| Total | 581.00 |


Make Payment

Note: If your amount debited from bank account and payment not completed then it will update in 24 Hours.

Collection Details

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|
| No Collection Records Found | | | | | |

**ధర్మసాగర్ లో నూతన అసెస్మెంట్ నంబర్**



| District | Hanumakonda | Mandal | Dharmasagar | Panchayat | Peddapendyala |
|---|---|---|---|---|---|

| House Tax Assessment Details | | | |
|---|---|---|---|
| Assessment No | 2318 | PTIN (Property Tax Identification Number) | 321342502318 |
| Owner | Marala Venu Gopal Reddy | House No | 15-62 |
| Father/Husband Name | Veera Reddy | Building Usage | Residential |
| Exemption | Not Exempted | Dt. of Asmt. | 01/03/2012 |
| Status | Current Demand not Paid | Court Case | No |
| Building Classification | Roof with AC Sheets/Zinc Sheets | | |

Current Demand Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2025 | 31/03/2026 | 250.00 | 20.00 | 50.00 | 0.00 | 75.00 | 395.00 |

Arrear Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| No Arrear Records Found | | | | | | | |

| Total HouseTax Amount to Pay | |
|---|---|
| Current Demand Total | 395.00 |
| Arrear Total | 0.00 |
| Total | 395.00 |

Make Payment

Note: If your amount debited from bank account and payment not completed then it will update in 24 Hours.

Collection Details

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|
| No Collection Records Found | | | | | |

**పెద్దపెండ్యాలలో ఆన్లైన్లో వచ్చాక తొలగించిన అసెస్మెంట్ కాపీ**



| District | Hanumakonda | Mandal | Bheemadevarpalle | Panchayat | Mulkanoor |
|---|---|---|---|---|---|

| House Tax Assessment Details | | | |
|---|---|---|---|
| Assessment No | 2368 | PTIN (Property Tax Identification Number) | 32009730236[illegible] |
| Owner | Na Myoujula Srilatha | House No | 10-366/B |
| Father/Husband Name | Na Myoujula Sathyam | Building Usage | Residential |
| Exemption | Not Exempted | Dt. of Asmt. | 25/09/2019 |
| Status | Current Demand Paid | Court Case | No |
| Building Classification | Roof with AC Sheets/Zinc Sheets | | |

Current Demand Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2025 | 31/03/2026 | 354.00 | 28.00 | 35.00 | 35.00 | 35.00 | 487.00 |

Arrear Details


| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| No Arrear Records Found | | | | | | | |

Download Payment Receipt

Collection Details

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|
| 01/04/2025 TO 31/03/2026 | 8212A01896 / 0 | 01/11/0025 | 0.00 | 487.00 | 487.00 |

**ముల్కనూర్ గ్రామంలో మయోజుల శ్రీలత సత్యం పేరుతో ఆన్లైన్ వస్తున్న అసెస్మెంట్ కాపీ**



| District | Hanumakonda | Mandal | Bheemadevarpalle | Panchayat | Rathnagiri |
|---|---|---|---|---|---|

| House Tax Assessment Details | | | |
|---|---|---|---|
| Assessment No | 407 | PTIN (Property Tax Identification Number) | 320097800407 |
| Owner | Dharavathu Ramesh | House No | 2-61/1 |
| Father/Husband Name | Veeraiah | Building Usage | Residential |
| Exemption | Not Exempted | Dt. of Asmt. | 01/04/2017 |
| Status | Current Demand Paid | Court Case | No |
| Building Classification | Roof with RCC Ground Floor | | |


Current Demand Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2025 | 31/03/2026 | 141.00 | 11.00 | 14.00 | 14.00 | 14.00 | 194.00 |

Arrear Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| No Arrear Records Found | | | | | | | |

**రత్నగిరి గ్రామంలో దారావత్ రమేష్ పేరుపై ఈ పంచాయతీ పోర్టల్లో నూతన అసెస్మెంట్ నెంబర్**



Collection Details

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|
| 01/04/2025 TO 31/03/2026 | 8212A01977 / 0 | 05/02/0026 | 0.00 | 194.00 | 194.00 |

## మే1న రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం

టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. ట్రైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని ట్రైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్, ఖక్షు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.





## పవన్ డబుల్ ధమాకా..


### ఒకవైపు పొలిటికల్ థ్రిల్లర్.. మరోవైపు కమర్షియల్ ఎంటర్‌టైనర్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో విజయాన్ని అందుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తుండటంతో పవన్ తన తదుపరి చిత్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆయన 33వ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది. విభిన్నమైన చిత్రాల దర్శకుడు దేవా కట్టాతో పవన్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తోంది.'ప్రస్థానం', 'ఆటో నగర్ సూర్య', 'రిపబ్లిక్' వంటి సీరియస్, వాస్తవిక కథాంశాలతో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దేవా కట్టా, ఈసారి పవన్ కోసం ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ రాజకీయ సిద్ధాంతాలు, ఆయన ఆలోచనా విధానానికి అద్దం పట్టేలా ఈ సినిమా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే కథ లాక్ అవ్వగా, ప్రాథమిక చర్చలు కూడా పూర్తయ్యాయని అంటున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాలు తీయడంలో దిట్ట అయిన దేవా కట్టా దర్శకత్వంలో పవన్ నటించనున్నారనే వార్త అభిమానుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది.


ఇదిలా ఉంటే... పవన్ కల్యాణ్ మరోవైపు స్టైలిష్ దర్శకుడు సురేందర్ రెడ్డితో ఓ భారీ ప్రాజెక్ట్‌కు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇదొక పూర్తిస్థాయి కమర్షియల్

## రౌడీ జనార్ధన్ మూవీ కోసం విజయ్ కసరత్తు


టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.




## బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై–ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.



## రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

### 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్

తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే డయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.



## నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

### ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి

### గాయని మంగ్లీ ప్రకటన విడుదల

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వార్గ్గినాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com